వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 05, డిసెంబర్ 2025 | 16 పేజీలు




16లో...

## శీతాకాలంలో డ్రైవర్‌లు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పొగమంచు




2లో..

# స్థానికంగా లేని కాషాయం

- సోషల్ మీడియాకే పరిమితమైన నేతలు
- ఇంకనూ పూర్తి స్థాయిలో లేని గ్రామ కమిటీలు
- గ్రామాల్లో నాయకత్వం లేకుండా కమలనాథులు
- కత్తిలేకుండా యుద్ధానికి సిద్ధమైన అభ్యర్థులు
- పైపై ప్రచారాలకే పరిమితమైన జిల్లా నాయకత్వం

వరంగల్ బ్యూరో డిసెంబర్ 4 ప్రభాతవార్త

దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించుడు అన్న చందంగా తయారయింది వరంగల్ జిల్లా బిజెపి నాయకత్వం. పట్టణాలకు పట్టుకొమ్మలుగా పార్టీలకు ఆయువుపట్టుగా కొనసాగుతున్న గ్రామ రాజకీయాల్లో కాషాయం కనబడడం లేదు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పూర్తి స్థాయిలో గ్రామాల్లో కమిటీలు కనిపించడం లేకపోవడం విడ్డూరంగ కనిపిస్తుంది. ప్రజల్లో కాషాయంపై మక్కువ ఉన్నా రాజకీయం వైపు మలుచు కోవడంలో జిల్లా నాయకులు విఫలం అవుతున్నారు. వర్గ పోరుతో కమ్యూనిటీ పేరుతో రాష్ట్రంలో జిల్లాలో బిజెపి పార్టీని పలుచన చేస్తున్నారు. పార్టీ సీనియర్లను పక్కనపెట్టి అనుచరులతో రాజకీయం చేయడంతో పార్టీ బలోపేతం చెందలేక పోతుందని రాజకీయ విశ్లేషకులు బాహటంగానే చర్చించు కుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలురాష్ట్ర ప్రభుత్వం మూడు దశలుగా నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికలు వరంగల్ జిల్లాలో రాజకీయ వేడిని సృష్టిస్తుంది. మొత్తం జిల్లాలో ఎన్నికలు జరిగే 317 సర్పంచులు, 2754 వార్డులకు కాంగ్రెస్ కారు పార్టీలు హోరా హోరీగా ప్రచారం కొన సాగిస్తుంది. కాషాయం పార్టీకి కమిటీలు, అభ్యర్థులు లేక ఉన్న చోట ప్రచారం లేక వెల వెల పోతున్నారు. గ్రామ స్థాయినుండి రాష్ట్ర స్థాయి వరకు బలంగా ఉన్న రాష్ట్రాలే ఈరోజు దేశ




2లో..

# మావోయిస్టులు లొంగిపోతే.. మంచిది

- ఆపరేషన్ కగార్ ఉదృతం చేస్తాం
- ఎన్ కౌంటర్‌లో 19మంది మృతి
- వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజి సుందర్ రాజ్

ములుగు బ్యూరో, డిసెంబర్4(ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్ చేపట్టిన ఆపరేషన్ కగార్ ను మరింత ఉధృతం చేస్తామని మావోయిస్టులు ఇప్పటికైనా లొంగిపోయి తమ ప్రాణాలను కాపాడుకోవాలని బస్తర్ ఐజి సుందర్ రాజ్ బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ లు సూచించారు. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలోని భైరమ్ ఘఢ్ జాంగ్లా నైమెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కచిల్వార్ పొటెనార్ మఠఖేడ్ అటవీప్రాంతంలో భుదవారం భద్రతా బలగాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురుకాల్పుల్లో భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయని అన్నారు. ఈ ఎన్ కౌంటర్ లో 18 మంది మావోయిస్టులు చనిపోయారని ఇందులో పిఎల్ జిప బెటాలియన్ 2 కమాండర్ మెడియం వమృతిచెందారని కమిటి

## టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు

- -మొదటి విడత పోలింగ్‌లో 82 జీపీలు, 712 వార్డులు
- -విధుల్లో పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది..
- -ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు వెల్లడి




16లో..

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల

## గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

- - స్ట్రాంగ్‌రూం ప్రక్రియ పరిశీలన
- - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



16లో..

జనగామ టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :

రాష్ట్ర ఎన్నికలసంఘం నియమ నిబంధనలకు

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ అధికారులతో సిపి సునీల్ దత్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా !! ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీలో ఎన్నికల నామినేషన్ నిర్వహణ ప్రక్రియను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ఏ విధంగా జరుగుతుందో ఆయన పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ విషయంలో ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నామినేషన్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ వివరాలు ఏరోజుకారోజు మండల కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికల నీయమావళి తప్పనిసరిగా పాటించే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నామినేషన్ లో వేసే సమయంలో పాటించి నియమాలు గురించి వివరించారు. జిల్లా కలెక్టరు వెంట ఎంపీడీవో, ఎంపీ ఓ, ఆఫీస్ సూపరెంటెంట్ , కార్యదర్శిలు తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గము

## ఈనెల 21న జరిగే జాతీయ లోక్ అదాలత్

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్



కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈనెల 21వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షి దారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం"

## అమ్మవారికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

పాల్వంచ టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త:

పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో చండీహోమం" గురువారం దేవస్థాన ఆవరణలో ఉన్న యాగశాలలో నిర్వహించడం జరిగినది. ముందుగా మేళతాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించబడినది. ఈ హోమంలో 13 మంది దంపతులు ఒక్కొక్కరు రూ. 2516 రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది.



పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చ శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది.

ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# స్థానికంగా లేని కాషాయం

(మొదటి పేజీ తరువాయి..)

స్థాయిలో నిలబెడుతుందని పార్టీ శ్రేణులు, అభిమానులు చెబుతున్నారు. జిల్లా నాయకత్వం పగడ్బందీగా కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయడం అవసరం ఉందని పార్టీ కార్యకర్తలు రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. వర్గపోరుతో విఫలం..గ్రామాల నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రజల్లో బిజెపి నినాదం వినిపించినా పార్టీ బలోపేతానికి అనుకూలంగా మలుచుకునే పరిస్థితులు కనబడడం లేదని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. శాసనసభ ఎన్నికలు గడిచి రెండేళ్లు దాటినా ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో కమిటీలు లేకపోవడం బాధాకరమని కార్యకర్తలు వాపోతున్నారు. రాష్ట్ర పార్టీ తీసుకుంటున్న వర్గ పోరు ధోరణికి జిల్లా స్థాయిలో గ్రామస్థాయిలో పార్టీ ఎదగలేక పోతుందని చెబుతున్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్లను కాదని వర్గ పోరుకు కులాలకు ప్రాధాన్యమిచ్చి బిజెపిని కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రచారాలకు హంగు ఆర్భాటాలకు ఇచ్చిన ప్రియారిటి పార్టీ బలోపేతంపై చూపించాలని లేకుంటే బిజెపి అధికారం కష్ట కాలమేనని అభిమానులు కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

# మావోయిస్టులు లొంగిపోతే మంచిది

(మొదటి పేజీ తరువాయి..)

సభ్యుడు సోను ఓయమ్ రేను ఓయయ్ తోపాటు 9మంది మహిళలు ఉన్నారని అన్నారు. పెద్ద మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వీటిలో ఏకే 47 ఏడు ఎస్ఎల్ ఆర్ 5 ఇన్సాస్ రైఫిళ్లు 303 రైఫిల్స్ 12బోర్ సింగిల్ షాట్ రైపిల్స్ మావోయిస్టు సామాగ్రి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతంలో ఇప్పుడు మావోయిస్టు కార్యకలాపాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని గత ఏడాది కాలంలో డివిజన్ లో469 మంది సీనియర్ క్యాడర్ మృతిచెందారని ఆపరేషన్ మరింత ఉధృతం చేస్తామని అన్నారు. మావోయిస్టుల కాల్పుల్లో మృతిచెందిన జవాన్లకు ఘన నివాళి అర్పించినట్లు వెల్లడించారు.

# సాధారణ పరిశీలకులు, కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

వరంగల్: 04 డిసెంబర్, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ల సమక్షంలో గురువారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వీ.సీ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, కలెక్టర్ లు నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని వరంగల్, నర్సంపేట రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని మొదటి విడతలో గల 91 గ్రామ పంచాయతీల సర్పంచ్, 800 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీపీఓ కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎలక్షన్ ఎలాంటి అవంతరాలు లేకుండా జరగాలి

## అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు

ఖమ్మం అర్బన్, డిసెంబర్ 4(ప్రభాతవార్త)

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ డీసీపీ లా !! అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఖమ్మం డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలో ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులతో గణేష్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అన్నారు.

## మట్టెవాడలో సారాలమ్మతల్లి గద్దెల ఏర్పాటు

గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామంలో సమ్మక్క, సారాలమ్మ జాతర ముందస్తు సందడికి తెరలేపారు. పెద్దమేడారం జాతరకు అనుగుణంగా మండలంలోని మచ్చర్ల అటవీ ప్రాంతంలో వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క జాతరను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ జాతర నిర్వహణ సందర్భంగా సమ్మక్క, సారాలమ్మ, గోవిందరాజులు, పగిడిద్దరాజు, నాగులమ్మ దేవతలను వివిధ ప్రాంతాల నుండి గద్దెలకు తరలించి భక్తులకు



దర్శనం కలిగించే విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సారాలమ్మ తల్లిని మట్టెవాడలోని సిద్దబోయిన వంశస్తుల ఇంటి నుండి కుంకుమ భరిణ రూపంలో వట్టెవాగు జాతర గద్దెకు తరలించడం ఆనవాయితిగా వస్తున్నది. మట్టెవాడ గ్రామ శివారులో నేలవంచకు వెళ్లే మార్గంలో గతంలో సారాలమ్మతల్లికి మామూలుగా గుడిని కూడా నిర్మించారు. కాగా గుడి ప్రాంగణంలో కొత్తగా ఇటీవల నిర్మించిన సమ్మక్క, సారాలమ్మ తల్లుల గద్దెలను ఆదివాసీ సాంప్రదాయ పూజల మధ్య గురువారం ప్రారంభించారు. ఇందుకొరకు జాతర పూజారులు, వడ్డెలు, శివసత్తులు బుధవారం రాత్రి నుండే గద్దెల ప్రారంభ పూజలను ప్రారంభించి గురువారం సాయంత్రం వరకు కొనసాగించారు. తుడుం మోతలు, శివసత్తుల పూనకాలు, నృత్యాల మధ్య సమ్మక్క, సారాలమ్మ దేవతల శక్తి పీఠాలను గద్దెలపైకి చేర్చి పూజలు నిర్వహించారు. ఈ వేడుకలో పూజారులు సిద్దబోయిన వెంకన్న, బిజ్జ నర్సింహరావు, మంకిడి సుధాకర్, వడ్డెలు సిద్దబోయిన పూర్ణ, మంకిడి స్వరూప, పలువురు శివసత్తులు, గ్రామ ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

రఘునాథపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త :

మండల విద్యావనరుల కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం విద్యావనరుల కేంద్రంలో మండలంలోని వికలాంగులందరికీ వారి వారి సామర్థ్యాలమేర విభాగాల ఆధారంగా ఆటలపోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల విద్యాశాఖ అధికారి రఘునందన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు శరీరానికి వికలాంగులు



ఏమోగాని మానసికంగా వారు ప్రపంచ మేధావులని సూచించారు. వికలాంగులకు ఇతరులవలె అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఉన్నందున వారు అన్ని రంగాలలో రాణించి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఐఆర్పి మల్లికార్జున్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సమ్మయ్య, ఐఆర్పి టీచర్ ప్రభాకర్, సీఆర్పీలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం శ్రీ దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు విజయ భాస్కర శర్మ, చంద్రరావులచే సర్వంగా సుందరంగా అలంకరించిన దత్తేంద్ర స్వామి మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని కడవేరు మచ్చేందర్ సరస్వతి, అరకొండ విద్యాసాగర్ సౌమ్య, బొద్దుల మహేందర్ పల్లవి దంపతులు ఆలయానికి అందజేసారు. శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహాన్ని





ప్రముఖ పుణ్యక్షేత్రం గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన దత్తపాదుకలను ఆలయంలో ఊరేగించి శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఆలయ ఆవరణలోని మేడి వృక్షం వద్ద ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు జయంతి వేడుకలలో పాల్గొనేందుకు తరలివచ్చారు. శ్రీ దత్త జయంతి వేడుకలలో భక్తులకు సూదం సత్యనారయణ శ్రీదేవి దంపతులు ప్రసాదాలను వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.


హుజురాబాద్ లో....

త్రిమూర్తుల ప్రతిరూపంగా భావించే దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని సత్సంగంలో ధ్యాన గురు చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దత్తాత్రేయ జననం, దత్తాత్రేయ స్వామి గొప్పతనం, రామాయణ, మహాభారతాల్లో ఆయన గురించి విశేషాలను వివరించారు. నేటి యాంత్రిక కాలంలో మానసిక ఒత్తిళ్ల పెరుగుతున్నాయని, దానిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ ధ్యానంపై శ్రద్ధ వహించాలని కోరారు. ధ్యానం యొక్క గొప్పతనాన్ని ఆహుతులకు వివరించారు. శాకాహార ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మురికి రవీందర్, మూగల రాజిరెడ్డి, రమేష్ గౌడ్, క్యాస రవీందర్, యాదగిరి, విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంటి నుంచి అత్తా, కోడలు సర్పంచ్ నామినేషన్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం నుండి రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఒకే ఇంటి నుంచి అత్తా కోడలు వేరువేరుగా నామినేషన్ వేసి పోటీలో నిలిచినట్లు తెలుస్తోంది. ఒకే ఇంటి నుంచి అత్త సాంబారి భారతమ్మ, కోడలు సాంబారి అఖిల లు సర్పంచ్ అభ్యర్థులు గా పోటీలో నిలవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. నామినేషన్ విత్ డ్రా వరకు ఇద్దరు బరిలో ఉంటారా లేదా ఒక్కరే కొనసాగుతారా? చూడాలి మరి. మొత్తానికి ఒకే ఇంటి నుంచి అత్తా, కోడలు నామినేషన్ ప్రక్రియ గ్రామం లో హాట్ టాపిక్ గా మారింది. అందరూ ఇదే విషయం చర్చించుకుంటున్నారు.



ఫారం - VI
(11(4) వ నియమాన్ని చూడండి)
చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా

| వరుస సంఖ్య | అభ్యర్థి పేరు | తండ్రి / తల్లి / భర్త పేరు | అభ్యర్థి యొక్క చిరునామా | ** అభ్యర్థి ఏదైన రాజకీయ పార్టీ తరపున పోటీ చేయుచున్నచో, ఆ పార్టీ పేరు |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |
| 2 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |
| 3 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |
| 4 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |
| 5 | [illegible] | [illegible] | ముల్కనూర్ | |




## ఘనంగా దివంగత మాజీ ఆర్థిక మంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలు..

### ఆయన ఆశయాలు ఎందరికి స్ఫూర్తిదాయకం..

### మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ముఖ్య సలహాదారుడిగా ఉన్న దివంగత ఆర్థిక మంత్రి పొనిగేటి రోశయ్య వర్ధంతి వేడుకలను గురువారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహానీయుడు రోశయ్య అని ఆయన




కొనియాడారు. గతంలో మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు జీతభత్యాలు సాధారణ నిధుల నుండి ఇచ్చేవారని, అలా అయిన 4-5 నెలలకు ఒకసారి జీతాలు అందేవని, మున్సిపల్ కార్మికులు, అధికారులు రాష్ట్ర అభివృద్ధికి వారు చేస్తున్న కృషిని గ్రహించి ఈ విషయాన్ని కులంకుశంగా చర్చించి, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తెలియపర్చి ఆయన సలహాలతో ప్రతి నెల 1వ తేదిన వేతనాలు అందే విధంగా కృషి చేసిన మహనీయుడు రోశయ్య అన్నారు. అందరికి ఒకటో తేది వేతనం అందేందుకు 010 జీవో కింద జీతాలు అందించారని ఆయన గుర్తు చేసారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మృతి చెందిన అనంతరం ఆర్థిక మంత్రిగా ఉన్న రోశయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారాన్నారు. ఆయన చేసిన సేవలు మరవలేనివని, ఆయన చేసిన కృషి ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, అకౌంటెంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిఎస్ రాజ్‌కుమార్, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో పాటు పలువురు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## రామకృష్ణ కాలనీలో రోడ్ సేఫ్టీ పై అవగాహన...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు గురువారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గ్రామస్తులకు ఎల్ యం డి ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ స్పీడ్ డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదల గురించి, మద్యం తాగి వాహనాలు నడపడం వలన జరిగే సంఘటనల గురించి వివరించడం జరిగింది. డిఫెన్స్ డ్రైవింగ్ పై అందరూ అవగాహనా కలిగి ఉండాలని సూచించడం జరిగింది. ప్రతి ఒక్కరు వెహికల్ మీద బయటకు వెళ్ళినప్పుడు మన కోసం మన యొక్క కుటుంబం ఎదురు చూస్తుందని ,మనం జాగ్రత్తగా మన గమ్యాన్ని చేరవలసి ఉంటుంది అని సూచించడం జరిగింది. మనం రోడ్డు సేఫ్టీ విషయం లో అజాగ్రత్త వహించారాదు అని హెచ్చరించడం జరిగింది



# కాటారం వార్త

## నాటుసారాయి స్థావరాలపై ఎక్సైజ్ ఉక్కుపాదం

**-15లీటర్ల నాటుసారాయి, 20లీటర్ల చక్కెర స్వాధీనం**

**-700లీటర్ల చక్కెర పానకం ధ్వంసం..3 కేసులు నమోదు**

**-దుబ్బపేట, అడువాలపల్లి, గాదంపల్లిలో దాడులు**

**-వివరాలు వెల్లడించిన కాటారం ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ కిష్టయ్య**

మల్హర్‌రావు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్ జి.అంజన్ రావు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ కాటారం పరిధిలోని మలహార్ రావు మండలంలోని దుబ్బపేట, అడ్వాలపల్లి, గాదంపల్లి గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై గురువారం దాడులు నిర్వహించి 3 కేసులు నమోదు చేసి 15 లీటర్ల నాటు సారాయి, 20 కేజీల చక్కరను స్వాధీనం చేసుకున్నట్లు కాటారం ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ బి.కిష్టయ్య తెలిపారు. 700 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. నాటు సారాయి తయారు చేసినా, కలిగి వున్నా, రవాణా చేసిన, అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ దాడులలో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ బి.కిష్టయ్యతో పాటు, హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, కానిస్టేబుల్‌లు వెంకట రాజు, విమల పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-ధన్వాడలో ఘనంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు**

**-అభిషేకం, లక్ష తులసి హారతులు సమర్పించిన శ్రీనుబాబు దంపతులు..**

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు గురువారం కాటారం మండలం ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయంలో, దత్తాత్రేయ జయంతి సందర్భంగా జరుపుకున్న దత్త నవరాత్రుల చివరి రోజు పర్వదినాన్ని పురస్కరించుకుని మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబు సతి సమేతంగా పాల్గొని స్వామి వారికి అభిషేకం, లక్ష తులసి, ప్రత్యేక హారతులు సమర్పించారు. అనంతరం ఆలయ పురోహితుల నేతృత్వంలో గణపతి హోమం, రుద్ర హోమం, మాన్య సూక్త హోమం జరిగి, గ్రామ ప్రజల సమక్షంలో మహా బలి ప్రధానం, పూర్ణహుతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీనుబాబు భక్తులతో మాట్లాడుతూ..ధర్మం సంప్రదాయాలు భక్తి పథం మన జీవితాలను శ్రేయోమార్గం వైపు నడిపిస్తాయని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు, ధన్వాడ గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిట్యాల పోచయ్యను, గురుకుంట్ల అశోక్ విద్యుత్ షాక్‌తో మరణించగా వారి కుటుంబాన్ని, బూడిదపల్లి గ్రామంలో పేట ఎల్లక్క ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల కుటుంబాల ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, కుడుదుల రాజబాబు, కొండగోర్ల వెంకటస్వామి, అయిలి రాజబాబు, తొంబర్ల రమణ, ఉప్పు సంతోష్, వంగల



రాజేంద్రచారి, చిట్యాల సమ్మయ్య, ఇప్ప నాగరాజు, గాజుల విక్రమ్ కుమార్, తూటి మనోహర్, బోడ తిరుపతి, బొల్లం రమేష్, జక్కుల సతీష్, బోగారి రమేష్, చల్ల తిరుపతి రెడ్డి, లింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సపాయి కార్మికుడికున్న విలువ పోలీసులకు లేకుండా పోతాంది

**-ప్రజల పక్షాన పోరాటం చేస్తే అక్రమ కేసులు పెడ్తారా**

**-కోర్టులు మందలించినా పోలీసుల్లో మార్పు రావట్లే**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



కాటారం మండల ప్రజల భిక్షతోనే మంత్రి పదవని గ్రహించాలని, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేదు లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే వాళ్లపై అక్రమ కేసులు పెట్టించే నీతిమాలిన పనులు దుద్దిళ్ల శ్రీధర్‌కు అలవాటేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల అక్రమకేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చిన కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చల్లా శేఖర్‌రెడ్డిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గంగారం గ్రామంలో చల్లా శేఖర్‌రెడ్డి ప్రజల పక్షాన గ్రామపంచాయతీలో ప్రజల డబ్బుల వసూళ్ల అన్యాక్రాంతం అన్యాయమని పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దుద్దిళ్ల శ్రీధర్ నేతృత్వంలో అక్రమ కేసు పెట్టారని అన్నారు. కేసులు నిజమైనవి అయితే కనీసం 15రోజులు జైల్లో ఉండాలే కానీ మూడు రోజుల్లోనే బెయిల్ రావడంతో అక్రమకేసులు అని అర్థం అవుతుందన్నారు. ఎన్నిసార్లు దుద్దిళ్ల నైజాన్ని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదని, మంత్రి పదవి ఎప్పుడు వస్తే అప్పుడు ఖాకీ దుస్తుల విలువ తీసేసుకుంటాండ్లని ఆయన అన్నారు. అందుకే సపాయి కార్మికుడికి ఉన్న విలువ ఖాకీలకు లేదని ఇప్పటికే చెప్పామని అన్నారు. అయినా మార్పు రావడం లేదని, భారత రాజ్యాంగాన్ని అనుసరించి పోలీసు ఉద్యోగాలు పొందిన వారికి లాఠీ, తుపాకి ప్రజలను రక్షి ంచడానికే ఇచ్చారని, కానీ నీచమైన పనులు చేస్తున్న పోలీసులకు ప్రాయశ్చిత్యం తప్పదన్నారు. అన్నం పెట్టి మంత్రి పదవి రావడానికి కాటారం మండల ప్రజలకే కారణమని, కాటారం ప్రజలు పెట్టిన భిక్షతో మంత్రి అయి ఈ ప్రాంత ప్రజలనే హింసిస్తూ అరిగోస పెడుతున్నాడని ఆయన వాపోయారు. అధికారంలో ఉంటే ఒక రకంగా, అధికారంలో లేకపోతే ఒకరకంగా, ఊసరవెల్లిలా ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ వ్యవహరిస్తారని అన్నారు. ఆనాడు మందుబస్తాల కోసం ధర్నా చేసి ప్రజల పక్షాన నిలబడితే తనపై రౌడీషీట్ పెట్టారని ఆయన గుర్తు చేశారు. అలాగే జోడు శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్‌లపై అక్రమ కేసులు పెట్టారని, కోర్టుకు పోతే ఏ కేసులో పస లేదని వెంటనే బెయిల్ మంజూరీ చేశారన్నారు. అంతేకాకుండా భూపాలపల్లి న్యాయమూర్తి ఇది ఫేక్ కేసు అని ఆర్డర్ ఇచ్చారని, ఉన్నత చదువులు చదివి ఎల్ఎల్‌బీ చేసిన దుద్దిళ్ల శ్రీధర్ తల ఎక్కడ పెట్టుకుంటాడని ప్రశ్నించారు. దేవేందర్ రెడ్డి ప్రజల సోమ్ము వాడుకుంటాండ్లని పోరాటం చేస్తే కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పదేండ్లు జెండా మోసిన దేవేందర్‌రెడ్డి ఆలోచన చేయాలని, గుండ్రాత్‌పల్లిలో ప్రభాకర్‌రెడ్డి, గంగారంలో దేవెందర్‌రెడ్డిలు అనేక దందాలు చేసి ఆ కుటుంబానికి సేవ చేశారని, ఈనాడు కూడా ఇంకా కాంగ్రెస్ జెండాలు, దుద్దిళ్ల ఫొటోలు పెట్టుకోవడంపై ఆలోచన చేయాలన్నారు. మిమ్మల్ని వాడుకుని కరివేపాకులా తీసేస్తారని, ఇక్కడ మీకు పతార లేకపోవడంతోనే మీ ఇంటి ఆడవాళ్లతో పోలీస్‌స్టేషన్‌కు పోయి కేసు పెట్టే పరిస్థితి వచ్చిందనే విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పటికి దుద్దిళ్ల కుటుంబం ఎక్కడా కన్పించరు కానీ మీ ఆడవాళ్లు మాత్రం రోడ్డెక్కి పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగాలా అనేది ఆలోచించాలన్నారు. దుద్దిల్ల కుటుంబం గురించి అర్థం చేసుకున్న కనుకనే ఈనాడు తాను ఎమ్మెల్యే అయ్యానని, ఈ సమాజం అర్థం చేసుకోవాలనే తపన పడుతున్నానని అన్నారు. ఊసరవెల్లి కంటే ఎక్కువ దుద్దిళ్ల శ్రీధర్ అనేది ప్రతి ఒక్కరు అర్థం చేసుకుంటేనే బాగుపడుతారని ఆయన హితవు పలికారు. అధికారంలో లేనప్పుడు ఓ ఐపీఎస్ అధికారిని అవమానపర్చిన దుర్మార్గుడు దుద్దిళ్ల శ్రీధర్ అని ఆయన వివరించారు. ఓటు వేసే యంత్రాలుగానే ప్రజలను చూస్తారని, ప్రేమ అభిమానం ఉండదన్నారు. అధికారంలోకి వచ్చి నేటికి 24 నెలలు గడిచిపోయిందని ఇప్పటి వరకు 24మందికి ఉద్యోగాల్లో ఉపాధి అవకాశాలో కల్పించాడా లేక ఓ పరిశ్రమనైనా తీసుకువచ్చాడని ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దుద్దిల్ల శ్రీధర్ చెప్పితే అక్రమ కేసులు పెట్టే పోలీసుల్లో మార్పు రావాలని, మారని ప్రతి పోలీస్ పేరును పింక్ బుక్‌లో రాసుకుంటున్నామని అన్నారు. రాజ్యాంగం అనుసరించి ఉద్యోగాలు వచ్చాయని పోలీసులు గమనించాలని, శేఖర్‌రెడ్డిని మూడు రోజులు జైల్లో పెడితే ఎం వచ్చిందని ప్రశ్నించారు. అక్రమకేసులు పెడితే భయపడేది లేదని, ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గమని ఆయన హెచ్చరించారు. బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిల్ల కిరణ్, కుడుదుల రాజబాబు, కొండగొర్ల వెంకటస్వామి, అయిలి రాజబాబు, తొంబర్ల రమణ, ఉప్పు సంతోష్, వంగల రాజేంద్రచారి, చిట్యాల సమ్మయ్య, ఇప్ప నాగరాజు, గాజుల విక్రమ్ కుమార్, తూటి మనోహర్, బోడ తిరుపతి, బొల్లం రమేష్, జక్కుల సతీష్, బోగరి రమేష్, చల్ల తిరుపతి రెడ్డి, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

# నిలిచిపోయిన రెండేళ్ల అభివృద్ధిని ముందుకు సాగేలా చూడాలి

## -ముఖ్యమంత్రికి పెద్ది సుదర్శన్ రెడ్డి లేక

నర్సంపేట,డిసెంబర్ 4,ప్రభాతవార్త



నేడు నర్సంపేటకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండేళ్లుగా నిలిచిపోయిన అభివృద్ధిని ముందుకు తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం ముఖ్యమంత్రికి లేక విడుదల చేశారు. నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గతంలో నేను తెచ్చిన నిధులను ప్రస్తుత ఎమ్మెల్యే రద్దు చేయడం వల్ల అభివృద్ధి నిలిచిపోయింది అన్నారు. నియోజకవర్గంలోని 179 గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలోని ఆరు వార్డులకు మహిళా సంఘాల భవన నిర్మాణాలకు నిధులు తెస్తే రద్దు చేశారన్నారు.అన్ని మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ కు నిధులు తెస్తే రద్దు చేశారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలను కలుపుతూ గ్రామాలకు తండాలకు అనుసంధానంగా బీటీ రోడ్ల నిర్మాణానికి మంజూరైన నిధులు కూడా రద్దు చేశారన్నారు. మండల కేంద్రాల్లో మసీదులు, చర్చిలు, దేవాలయాల మరమ్మత్తుల నిధులు,అన్ని మండలాల కమ్యూనిటీ హాల్ల నిర్మాణాల నిధులను వెనుకకు పంపాడన్నారు.అదేవిధంగా వ్యవసాయ యాంత్రీకరణ, హార్టికల్చర్ రీసర్చ్ సెంటర్,ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్,మాదన్నపేట చెరువు మినీ ట్యాంక్ బండ్ ఇలా ఎన్నో పథకాల అమలుకు నిధులు మంజూరు చేస్తే కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది అన్నారు.ఆయనతోపాటు పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెలి వెంకట్ నారాయణ గౌడ్,మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి,మునిగాల వెంకట్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాసు శ్రీధర్ రెడ్డి,కడారి కుమారస్వామిలు పాల్గొన్నారు.

# టిజి టీం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి ఘన సన్మానం

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆదర్శ పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి తెలంగాణ టీచర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినా కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్స్ ను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు ద్వారా వేతనాలు ఇప్పిస్తానని హెల్త్ కార్డులు కూడా అందే విధంగా చూస్తానని, కారుణ్య నియామకాలు చేపట్టే విధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిజి టీం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ అన్ని సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి మనకు ఎమ్మెల్సీగా ఉండడం మన అదృష్టమని త్వరలోనే మోడల్ స్కూల్ లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తూ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీ టీం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.డి. అన్వర్ పాషా, ట్రెజరర్ ఎడ్ల రమేష్ తోపాటు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతి రెడ్డి , ప్రధాన కార్యదర్శి ఫలితాలు శ్రీహరి, వరంగల్ పిఆర్టియు జిల్లా ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డి ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# సీఎం సభకు ఏర్పాట్లు పూర్తి

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు నర్సంపేటలో నిర్వహించే బహిరంగ సభకు రానున్నందున ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పర్యవేక్షణలో బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే తో పాటు అధికారులు సభ ఏర్పాట్లలో భాగంగా స్టేజి నిర్మాణం, ప్రజలు కూర్చోవడానికి భారీగా షామియానాలు ఏర్పాట్లు చేశారు. ఇది ఇలా ఉంటే గత రెండు సంవత్సరాల నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ల మధ్య ఉన్న దూరం దగ్గర కానుండడంతో పార్టీ శ్రేణులతో పాటు నియోజకవర్గ ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇకనుంచి నర్సంపేట డివిజన్ అభివృద్ధిలో పరుగు పెట్టను ఉందని ప్రజలు భావిస్తున్నారు.

**-నర్సంపేటకు నిధుల వరద....:** సీఎం రాకతో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 1000 కోట్ల నిధులతో శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. నర్సంపేట పట్టణంతో సహా డివిజన్లోని రోడ్ల అభివృద్ధికి రూపాయలు 228 కోట్లు, ఇంటిగ్రేడ్ స్కూల్ నిర్మాణానికి రూపాయలు 200 కోట్లు, మెడికల్ కాలేజ్ నిర్మాణానికి రూపాయల 150 కోట్ల రూపాయలతో పాటు నర్సింగ్ కాలేజ్ నిర్మాణానికి రూపాయలు 25 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్, కల్వర్టులు, పోలీస్ స్టేషన్ నుంచి నాగూర్లపల్లి మీదుగా మాదనపేట వరకు సెంట్రల్ లైటింగ్ సిసి డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నర్సంపేట నుంచి ముగ్ధంపురం రాజపల్లె వరకు డబల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ మహేశ్వరం గ్రామంలోకి సెంట్రల్ లైటింగ్ డబల్ రోడ్డు పనుల శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూపాయలు 165 కోట్ల రూపాయలతో వరంగల్ నుండి నర్సంపేట వరకు సుమారు 40 కిలోమీటర్ల దూరం నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు



తెలిపారు. అదేవిధంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని రోడ్ల విస్తరణ అవసరం ఉన్నందున నాలుగు లైన్ల ప్రధాన రహదారికి ప్రాధాన్య తీస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా నర్సంపేట నుంచి పాకాల వరకు 10 కిలోమీటర్ల మేర డబల్ రోడ్డు నిర్మాణానికి రూపాయలు 17 కోట్ల 28 లక్షలు ,నెక్కొండ నుండి కేసముద్రం వరకు 12. 10 కిలోమీటర్లు డబల్ రోడ్డు నిర్మాణానికి రూపాయల 38 కోట్ల 74 లక్షలు, నర్సంపేట నుంచి నెక్కొండ వరకు 18 కిలోమీటర్ల మేర డబల్ రోడ్డు నిర్మాణానికి రూపాయలు 56 కోట్ల 40 లక్షలు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నెక్కొండ నుంచి గూడూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి రూపాయలు 33 కోట్లు మంజూరు కాగా ఈ పనులన్నింటికీ శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

# ముఖ్యమంత్రి వస్తే పెద్దికి అభ్యంతరం ఏమిటో

## -పాలాయి రవికుమార్

నర్సంపేట,డిసెంబర్ 4,ప్రభాతవార్త



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేటకు వస్తుంటే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి అభ్యంతరం ఎందుకో తెలియడం లేదని కాంగ్రెస్ నాయకుడు పాలాయి రవికుమార్ అన్నారు.గురువారం ఆయన విలేకరులకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.నా హయాంలోనే అభివృద్ధి జరిగిందని చెప్పుకుంటున్న సుదర్శన్ రెడ్డి పనులు ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు.కాగితాలతో ప్రజలను తప్పుదోవ పట్టించి కనీసం తన సొంత ఎస్‌డిఎఫ్ నిధులు కూడా ఖర్చు చేయలేదన్నారు. ప్రతి సారి నేను తెచ్చిన నిధులు అంటూ జబ్బలు ఎగరవేయడమే తప్ప ఎందుకు పనికిరాని విమర్శలు చేస్తున్నాడన్నారు.పనులకు ప్రొసీడింగ్‌లు లేకుండా కాంట్రాక్టర్లతో పనులు చేయించి వారిని అప్పులపాలు చేసింది మీరు కాదా అని అన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కరికైనా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించారా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుంటే ఓర్వలేని తనంతో పిచ్చి కూతలు కూయడం మానుకోవాలని అన్నారు.

# మండలంలో హోరాహోరీగా నామినేషన్లు

చెన్నారావుపేట,డిసెంబర్ 4,ప్రభాతవార్త



నామినేషన్ల ప్రక్రియ మండలంలో గురువారం హోరహోరిగా కొనసాగింది.మూడో విడత ఎన్నికల్లో భాగంగా మండలంలో ఈనెల 3 నుండి 5 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది.ఇందులో భాగంగా రెండో రోజు అన్ని గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది.ఉదయం నుండే అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ బిజెపి ఇండిపెండెంట్‌లకు సంబంధించిన అభ్యర్థులు దరఖాస్తు కేంద్రాలకు తరలివచ్చారు. ఒక్కో అభ్యర్థి రెండు దరఖాస్తు పత్రాలను దాఖలు చేశారు.మండల కేంద్రం చెన్నరావుపేటలో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంది.అభ్యర్థులతో పాటు మద్దతు తెలిపే వారంతా రావడంతో ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది.అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద అలాగే నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# ప్ర్యాథమిక ఆరోగ్య కేంద్ర్రాలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి

నెక్కొండ/చెన్నారావుపేట,డిసెంబర్ 4,ప్రభాతవార్త

నెక్కొండ,చెన్నారావుపేట మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గురువారం పరిశీలించారు.గర్భిణీ స్త్రీల నమోదు,వారికి అందిస్తున్న సేవలు, తగిన సూచనలు చేశారు.ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవము జరిగేటట్టు వారికి వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించవలసిన అవసరము ఉన్నదని తెలిపినారు. వ్యాధి నిరోధక టీకాలు షెడ్యూల్డ్ ప్రకారము ఇప్పించి100 పూర్తి చేయాలని కోరారు. సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించి సిబ్బంది తగిన పరీక్షలు చికిత్సలు అందించి అట్టి వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు అందరు కూడా తమ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకొని పై అధికారులకు తెలియజేస్తామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నెక్కొండ,చెన్నారావుపేట వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.




**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిపిఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఇతర అధికారులతో కలిసి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, పర్యవేక్షకులు మహేష్ బాబు, మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చలి కాలంలో పొగ మంచు కారణంగా డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నల్గొండ టౌన్ డిసెంబర్ 04, ప్రభాతవార్త:**



చలి కాలం నేపథ్యంలో పొగమంచు వలన ప్రయాణం సమయంలో రోడ్డుపైన వాహనాలు, పాదచారులు, జంతువులు, మరియు సిగ్నల్స్ సరిగ్గా కనిపించవని, ఈ కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు, ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవుతుందని, ఈ చలి కాలంలో డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించ వచ్చునని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణకు దిగువన తెలిపిన సూచనలు పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరాలని (పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చని), అతి వేగాన్ని మరియు ఓవర్ టేకింగ్ నివారించాలని, (ముందుగా ఉన్న వాహనాలు మరియు రోడ్డు కనిపించకపోవడం వలన మరియు వేగంగా వెళ్ళడం వలన వాహనం కంట్రోల్ తప్పే ప్రమాదం మరియు ఓవర్ టేకింగ్ వలన ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనావేయడం కష్టం). . లోబీమ్ లైట్లను వాడండి . (పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు క్లియర్ గా మీ వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది. ఫాగ్ లైట్లు (ఫ్లు) ఉన్న యెడల, వాటిని వాడవలసినదిగా విజ్ఞప్తి). . ముందు ఉన్న వాహనానికి మీ వాహనానికి మధ్య సురక్షిత దూరాన్ని ఉంచండి. (దాని వలన ముందున్న వాహనం సడన్ బ్రేక్ వేసినా మరియు వాహనం ఎక్కడ ఉందో అంచనా వేయడం లో తప్పు జరిగినా, ముందున్న వాహనాన్ని ఢీకొట్టడాన్ని నివారించవచ్చు). . నిర్దేశించబడిన లేన్లలో వాహనాన్ని నడపండి. (ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టం అవుతుంది). వాహనాన్ని నడిపే టప్పుడు కొద్దిగా కిటికీ అద్దాలను దించండి.. (అద్దాలను దించడంవలన పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నం అవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది ). . కొన్నిసార్లు పొగమంచు ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కాసేపు వాహనాన్ని ఆపి మరల వాహనాన్ని న్డపండి (మీకు ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే వాహనాన్ని నడపవద్దు. లేనియెడల ముందున్న వాహనం ఎంతదూరం ఉందో అంచనా వేయడం కష్టం. గమ్యస్థానానికి వెళ్ళే తొందరలో తప్పులు చేయవద్దు). మీ వాహనం ముందు కిటికీ అద్దాలను వెనుక ఉన్న అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి (పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క వైపర్లను, డీఫ్రాస్టర్లను అవసరాన్ని బట్టి వాడుతూ అద్దాలను క్లియర్ గా ఉంచండి). . ముందుగా ఇన్డికేటర్లను ఉపయోగించండి (మీరు ఎటువైపు వెళుతున్నారో వెనుక వచ్చే వాహనానికి ముందుగా తెలిసేటట్లు జాగ్రత్త తీసుకోండి. లేని యెడల వెనుక వచ్చే వాహనం ముందున్న వాహనం ఎటు వెళుతుందో అంచనావేయడంలో తప్పు చేయవచ్చు. వెనుక వచ్చే డ్రైవర్లకు కొంత సమయం ఉండేటట్లు ఇండికేటర్లతో సిగ్నల్ ఇవ్వండి). సడన్ బ్రేకింగ్ వేయడాన్ని నివారించండి. (చలికాలంలో రోడ్డు తడిగా ఉండటం వలన వాహనాలు స్కిడ్ అవడం మరియు స్లిప్ అవ్వడం జరుగుతుందని తెలిపారు. నిర్దిష్ట స్పీడ్ తో వాహనాలను నడపడం వలన, స్లిప్పరీ రోడ్ల నుండి వాహనాలు స్కిడ్ కాకుండా నివారించ వచ్చని అన్నారు. సడన్ బ్రేక్ లు వేయడం వలన స్లిప్పరీ రోడ్ మీద వాహనం అదుపు తప్పే ప్రమాదముంది. అందుచేత బ్రేక్ లను నెమ్మదిగా అప్లయ్ చేయాలని సూచించారు.

# ములుగు వార్త

## జిల్లా జడ్జి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



ములుగు జిల్లా ఎస్పి గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారిక మర్యాదపూర్వక సమావేశాల భాగంగా ములుగు జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రామనాథ్ కేకాన్ ఐపిఎస్ ములుగు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సూర్య చంద్రకళ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మర్యాద పూర్వక సమావేశంలో జిల్లా న్యాయవ్యవస్థ,పోలీస్ శాఖల మధ్య సమన్వయం,కేసుల త్వరితగతిన పరిష్కారానికి అవసరమైన సహకారం వంటి అంశాలపై పరస్పరంగా చర్చించారు. జిల్లా శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడంలో పరస్పర సహకారం కొనసాగుతుందని ఎస్పి పేర్కొన్నారు. సెషన్స్ జడ్జి సూర్య చంద్రకళ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ కి శుభాకాంక్షలు తెలియజేసారు. న్యాయవ్యస్థపోలీస్ వ్యవస్థల మధ్య సమన్వయం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు.

## అంతర్జాతీయ ఆంగ్ల భాష కోసం దరఖాస్తు చేసుకోవాలి

ములుగు బ్యూరో ప్రభాతవార్త :

బీసి స్టడీ సర్కిల్స్ ద్వారా ఐఈఎల్ టిఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్) విదేశాలలో వున్న అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇవ్వబడుతున్న అంతర్జాతీయ స్కాలర్ షిప్పులు పొందడం లక్ష్యంగా నిర్మాణాత్మక అవగాహన సెషన్లు, ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్టడీ సర్కిల్ ఇన్చార్జి డైరెక్టర్ ఎం. నర్సింహస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.పైన తెలుపబడిన అవగహన కార్యక్రమాలకు మరియు IELTS శిక్షణ తరగతులుకు హాజరు అవ్వుటకు ఆసక్తి వున్న గ్రాడ్యుయేషన్ (ప్రొఫెషనల్ మరియు నాన్ ప్రొఫెషనల్) ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు తేది 01.12.2025 నుండి 21.12.2025 వరకు టి. జి. బి. సి స్టడి సర్కిల్ ‌eb site »»www.tgbcstudycircle.cgg.gov.in## ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 0870 2571192, 04024071178 నెంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

## బ్యాలెట్ పేపర్, పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.




గురువారం రాత్రి కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో ఎన్నికల సామాగ్రి బ్యాలెట్ పేపర్ లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., నిశితంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి పి ఓ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి

దాసరి బుజ్జి.

**మంగపేట డిసెంబర్4, ప్రభాతవార్త.** తెలంగాణ అంబేద్కర్ సంఘం కమలాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి బుజ్జి ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రుల శ్రీహరి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సెడ్రిక్, జిల్లా సీనియర్ నాయకులు చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు,గుళ్లగట్టు విజయరావు, ములుగు జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్,ఏటూరునాగారం డివిజన్ అధ్యక్షులు బసరికాని హరి కృష్ణ, మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ఆదేశాల ప్రకారం కమలాపురం అంబేద్కర్ విగ్రహం దగ్గర ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి, ప్రధాన కార్యదర్శి గాజర్ల అశోక్ ఉపాధ్యక్షులు గోలి శేఖర్, మండల నాయకులు గాజర్ల రాజు, మెడిపెల్లి శశి మాట్లాడుతూ డిసెంబర్ 6 వ తేదీన కమలాపురం గ్రామం అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగే 69 వ వర్ధంతి కార్యక్రమం మరియు సమావేశం ను కమలాపురం గ్రామం, మండలంలోని అన్ని గ్రామాల అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక ,అభ్యుదయ వాదులు, మహాత్మాజ్యోతిరావు పూలె, కొమురం భీమ్, అంబేద్కర్ వా దులు,మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారస్థులు అందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయగలరని




కోరారు. ఎవరైనా గాని ఉత్సవ కమిటీ అని గాని ఇతర పేర్లతో గాని ఈ కార్యక్రమాన్ని ఇబ్బంది గాని అంబేద్కర్ పేరుకు గాని ఆపకీర్తి తెవద్దని తెలియజేస్తూ అందరం కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు భసారి కాని నాగార్జున, పబ్బోజు సత్యనారాయణ, ఎదునూరి రవి, దసరు, చీకుర్తి సుధాకర్, బత్తుల వెంకటనారాయణ, మండల రవీందర్,బోట్ల ప్రసాద్, గుడిశేవా నాగేశ్వరావు, వంకాయల రాములు, బండారి వెంకన్న, పాశం రాజయ్య, లక్ష మయ్యా, చెందర్, కృష్ణా రెడ్డి,సుబ్బారావు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## బిజెపి సర్పంచ్ అభ్యర్థి వినూత్న రీతిలో ప్రచారం

ప్రభాతవార్త ఏ టూర్ నాగారం డిసెంబర్ 4:




మండల కేంద్రానికి చెందిన బిజెపి సర్పంచ్ అభ్యర్థి విను కొల్లు ధనలక్ష్మి సర్పంచిగా తనను గెలిపిస్తే గ్రామానికి ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని విషయాలను 50 రూపాయల స్టాంప్ పేపర్ అగ్రిమెంట్ పై వివరంగా తెలియ పరుస్తూ ప్రచారానికి తెరలేపడంతో పలువురు ఈ విషయాన్ని చర్చించు కుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చేస్తానంటూ వాగ్దానం చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు

## బాబా ఆలయంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

ప్రభాతవార్త ఏటూరునాగారం డిసెంబర్ 4



మండల కేంద్రం లోని షిర్డీసాయి దేవాలయం లో గురువారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దీపక్ పాండే అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ప్రారంభించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు . ఈ సందర్భంగా అయ్యప్ప, భవానీ, హనుమాన్, శివ



మాలా దారులకు ప్రత్యేకంగా బిక్ష ఏర్పాటు చేశారు. అన్నప్రసాద కార్య క్రమంలో సుమారుగా 2000 వేల మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీక రించారు. సాయంత్రం నిర్వహించిన కార్య క్రమంలో భాగంగా పౌర్ణమి సందర్భంగా పుర వీధుల్లో సాయి నాధుని పల్లకి సేవా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు బచ్చు సతీశ్, ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, సహాయ కార్యదర్శి గంజి రమేష్, వెలగందుల మాధవ్ అయ్యప్ప ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ గురు స్వామి ,ఆలయ పర్యవేక్షకులు కడవెండి నర్సింహాచారి,సభ్యులు మాదరి తిరుపతి, రెబ్బల లక్ష్మణ్, సంపత్, ఖాతా యాదగిరి, మహిళా కమిటీ సభ్యులు సమ్మక్క, సరళ, స్వరూప,లలిత, సేవా కార్యక్రమానికి విచ్చేసిన మణుగూరు సేవకురాళ్ల భక్త బృందం, గ్రామ భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 108 ఈఎంటీ, పైలట్ల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగింపు

ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్



**బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 4** రాష్ట్ర అత్యవసర వైద్య సేవల బలోపేతానికి భాగంగా ఖమ్మంలో నిర్వహించిన 108 అంబులెన్స్ ఈఎంటీలు మరియు పైలట్ల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన,నాణ్యమైన చికిత్స అందించేందుకు అవసరమైన సాంకేతిక మరియు వైద్య నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. దిగ్గజమైన ఈ శిక్షణా కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు అత్యవసర సమయం లో ఎలాంటి చర్యలు తీసుకోవాలి,డెలివరీ సమయంలో ఎదురుకావచ్చిన క్లిష్ట పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి, ప్రసవ సమయంలో భద్రతా ప్రమాణాలు ఎలా పాటించాలి,ప్రాథమిక చికిత్స నుండి పూర్తి అసిస్ట్ వరకు ఏ విధంగా వ్యవహరించాలి వంటి అంశాలపై విపులంగా బోధించారని బయ్యారం మండల 108 అంబులెన్స్ ఈఎంటీ వేమిశెట్టి నరేష్ తెలిపారు.ప్రత్యేకంగా రూపొందించిన మ్యానిక్యూన్ ప్రాక్టికల్స్ నిర్వహిస్తూ ప్రసవ విధానాలను ప్రత్యక్షంగా చూపించారన్నారు. ఈ ప్రోగ్రాంకి ప్రత్యేకంగా హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి ఆన్ జాబ్ ట్రైనర్ పార్వతమ్మ క్లాసులు బోధించారు .ఈ కార్యక్రమంలో ఈఎంఈలు బత్తిని మహేష్, దుర్గప్రసాద్, సతీష్, మనోహర్ అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన అనేక మంది ఈఎంటీలు మరియు పైలట్లు పాల్గొని శిక్షణ పొందారు. పాల్గొన్న వారు ఈ శిక్షణ తమ సేవా నైపుణ్యాలను మరింతగా పెంచిందని అభిప్రాయపడ్డారు. సమాజానికి అత్యవసర సమయంలో అత్యుత్తమ వైద్య సహాయం చేరేలా 108 సిబ్బంది చేస్తున్న సేవలను ఈ కార్యక్రమం మరొక మెట్టు ముందుకు తీసుకెళ్లిందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# అజాతశత్రువు ఆచార్య శివరామ కృష్ణారావు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో ఆచార్య సి శివరామకృష్ణ రావు 10 సంవత్సరాల యాది సభను అర్థశాస్త్ర విభాగం సెమినార్ హాలులో విభాగాధి పతి ఆచార్య సురేష్ లాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ ఆచార్య శివరామ కృష్ణారావు గొప్ప మానవతావాది అజాతశత్రువు అని తెలిపారు. సార్ విలువలను నేడు విభాగంలో కొనసాగిస్తూనే ఉన్నామని అన్నారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆచార్య పాపిరెడ్డి మాట్లాడుతూ కొందరు మాత్రమే చరిత్రలో నిలిచిపోతారని, అదే సార్ యొక్క ప్రత్యేకత అని తెలిపారు. సామాజిక న్యాయం సారు ద్వారానే సాధ్యమైందని ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు లాభం చేకూరిందని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య ఇక్బాల్ అలీ మాట్లాడుతూ సార్‌పేరులో శివ రామ కృష్ణ అనే మూడు పదాలు ఉన్నాయని ఆ పదాల వల్ల గొప్ప మేధావిగా పేరు పొందారన్నారు. గర్వం అహంకారం లేని వ్యక్తిత్వం సారుది అని తెలిపారు. ఆచార్య విజయ మాట్లాడుతూ ఐదుగురు అర్థశాస్త్రవేత్తలు కూర్చుంటే ఆరవ ఆలోచన వస్తుందని దానికి నిదర్శనం సార్ అని తెలిపారు. ఆచార్య జ్యోతిరాణి మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా ప్రజాస్వామ్య ఉద్యమాలకు సార్ కారణమని మానవీయ విలువలకు స్ఫూర్తికి సమాజ చైతన్యానికి సార్ ఆలోచనలు చేసేవారు అన్నారు. క్షేత్ర పర్యటన ద్వారా అర్థశాస్త్ర విభాగములో, సమాజంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలి అనేవారు. విలువల తో కూడిన ఉన్నత విద్యను పొంది ఉన్నత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని చెప్పే వారన్నారు. ఆచార్య



మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు నిలువెత్తు నిదర్శనం పెద్దసారు అని కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగానికి సార్ పితామహుడు అని తెలిపారు. ఆచార్య ఎర్రగట్టు స్వామి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని, సార్ పేరును అర్థశాస్త్ర విభాగపు సెమినార్ హాల్ కు పెట్టాలని తెలిపారు. డాక్టర్ వెంకటయ్య డాక్టర్ విగ్నేశ్వర్, ఆచార్య కనకాచారి, ఆచార్య మనోజాదేవి, ఆచార్య సుదర్శన్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ రాజేష్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ నవీన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ కుమార్, డాక్టర్ కవిత, డాక్టర్ సంధ్య, డాక్టర్ విజయ, డాక్టర్ కవితతో పాటు శివరామకృష్ణ విద్యార్థులు, స్కాలర్లు, అధ్యాపకులు, బోధ నేతరసిబ్బంది కొమరమ్మ, గోపి, విజయ్, అర్థశాస్త్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని ఆత్మకూర్ గ్రామ ఓం శ్రీసాయి దివ్య మందిరంలో ఆలయ 13వ వార్షికోత్సవం, దత్తాత్రేయ స్వామి జయంతి,జాతర ఉత్సవాలను గురువారం ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా.. ఉదయం ఆలయ ప్రాంగణంలో ఓంకార జెండా ఆవిష్కరణ, దత్తాత్రేయ,సాయి, గణపతి విగ్రహాలకు పంచామృత అభిషేకం ,నవగ్రహ హోమం, పుణ్యాహవచనం, పూర్ణాహుతి,మధ్యాన్నం హారతి,పల్లకి సేవ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,విడిసి అధ్యక్షుడు పురె రమేష్,ఆలయ సభ్యులు మాకునూరి గంగాధర్,గంగుల బలరాం,పాలెపు రాజన్న,గుంటుక కైలాష్,పాలెపు సత్యనారాయణ,మారిశెట్టి రాజాం,దాత్రిక లక్ష్మినారాయణ,ఏలేటి లింగారెడ్డి,మారిశెట్టి ముత్తయ్య,తిపిరెడ్డి నర్సా రెడ్డి, బండి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రక్ష కెసిఆర్

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : హనుమకొండ బాలసముద్రంలోని బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ వేద పండితులు రాకేష్ శర్మ, ఇతర వేద పండితుల మంత్రోచ్చరణలతో రుద్ర మహా మృత్యుంజయ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమ నేత కేసీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సంతోషంగా, బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు మరింత అండగా ఉండేందుకు



దేవుళ్ళ ఆశీస్సులు ఉండాలని సర్వమత ప్రార్థనలు గురువారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, దీక్షా దివస్ 11 రోజుల కార్యక్రమాల్లో భాగంగా 6వ రోజున పార్టీ కార్యాలయంలో కేసీఆర్ కి ఆ భగవంతుడు మరింత శక్తినివ్వాలని, ప్రజలకు వారు మళ్లీ ముఖ్యమంత్రిగా సేవలందించాలని ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించడం జరిగింది. అమరుల త్యాగాలు, ఉద్యమ కారుల పోరాటాన్ని నేటి విద్యార్థులకు, రానున్న తరానికి తెలిపేందుకే 11 రోజుల పాటు కేసీఆర్ దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం దీక్షా దివస్ లో భాగంగా 7వ రోజున బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ సంకు నర్సింగ రావు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు నరెడ్ల శ్రీధర్, నార్లగిరి రమేష్, పులిరజినీకాంత్, దూలంవెంకన్న, నయీమొద్దీన్, చంద్రమోహన్, సదాంత్, శ్రీధర్, చందర్, రమేష్, ఖలీల్, విక్రమ్, శ్రీధర్ రావు, దేవమ్మ, లలిత, శ్రీకాంత్ చారి, గౌస్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ ట్రాఫిక్ చల్లన్ల గురించి జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దు

### హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : గత కొద్ది రోజులుగా ఈనెల 13 వ తేదీన జరిగే జాతీయ మెగా లోకదాలత్ లో పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అని కొంత మంది వీడియోల తో అసత్యప్రచారం చేస్తున్నారు. కానీ పెండింగ్ ట్రాఫిక్ చలానాలు డిస్కౌంట్ తో పరిష్కారం చేసుకోవచ్చు అనే ఉత్తరువులు ఉంటే ప్రభుత్వం, పోలీస్ డిపార్టుమెంటు నుండి తప్పకుండా ప్రకటన వస్తుంది. ఇప్పటి వరకు అటువంటి ఉత్తరువులు ఏమి లేవు. అలాగే సామజిక మాధ్యామాలలో అసత్య ప్రచారం చేసి ప్రజలను గందరగోళం కి గురి చేయవద్దని పోలీస్ వారి విజ్ఞప్తి. మరియు వాహనందారులు ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి చలానాల బారిన పడవద్దు. ఇప్పటికే పెండింగ్ ఉన్న చలానాలు కొత్త చట్టం (చలానాలు ఉంటే వాహనం నిలుపుదల చేయడం, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కావడం, వాహన యజమాని పేరు మార్పు జరగకపోవడం.) రాక ముందే మీ వాహనాల పై పెడింగ్ ట్రాఫిక్ చలానాలు క్లియర్ చేసుకోగలరు. చివరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించండి, ప్రమాదాలకు గురి కాకండి. మీ వెనుక మీ కుటుంబం ఉంది జాగ్రత్త అని హనుమకొండ ట్రాఫిక్ సిఐ సీతారెడ్డి ఒక ప్రకటనలో వాహనదారులను కోరారు.



## పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు

### జనవరి 5, 6, 7 తేదీలకు వాయిదా

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :




డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించవలసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా జనవరి 5,6,7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు వరంగల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల మూలంగా డిసెంబర్ 10, 11, 12 తేదీలలో నిర్వహించవలసిన రాష్ట్ర మహాసభల నిర్వహణ ఇబ్బంది అవుతున్నదనీ కాబట్టి ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర మహాసభలను జనవరి 5 ,6, 7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఇట్టి విషయాన్ని రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు, ప్రగతిశీల వాదులు, విద్య అభిమానులు గమనించవలసిందిగా విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం నాయకులు రాచర్ల బాలరాజు మరియు పీ.డీ.ఎస్.యు జిల్లా నాయకులు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భారతి పరస్పర సహాయ సహకార పొదుపు మహిళా సంఘం వార్షికోత్సవం

కాజీపేట్ డిసెంబర్ 4(ప్రభాతవార్త) సోమిడి 62వ డివిజన్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించబడిన15వ వార్షికోత్సవ మహాసభ పట్టణ ఇందిరా కాంతి పథకం (మెప్మ) వరంగల్ నగర పాలక సంస్థ,వరంగల్ శ్రీ వెంకటేశ్వర పరస్పర సహాయ సహకార పొదుపు,పరివర్తన సంఘం లిమిటెడ్ 7వ వార్షికోత్సవ మహాసభ వారి ఆధ్వర్యంలో ఈ రెండు మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ మాట్లుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో పథకాలు అమల్లోకి తెచ్చారు ఫ్రీ బస్సు, 200 యూనిట్స్ ఫ్రీ కరెంట్, 500 లకే గ్యాస్ సిలిండర్,తో పాటు ఎలక్ట్రిక్ బస్సులు పెట్రోల్ బంకులు లకు యజమానులు అయ్యేలా వారికి రుణాలు ఇస్తూ వడ్డీ లేని రుణాలు ఎన్నో అందించిన ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారు పట్టుదలతో ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళలు ముందుండి నడిపించాలని కోరారు,ఈ కార్యక్రమంలో టి.ఎల్.ఎఫ్.ఆర్.పి,శోభా, అధ్యక్షురాలు పాలడుగుల,హారతి,ఆర్.పి లు నాగలత,సాంబా లక్ష్మి, ఓబి లు,శ్రీ వెంకటేశ్వర పరపతి సంఘం లిమిటెడ్ మహిళలు,భారతి పరివర్తన సంఘం లిమిటెడ్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేశారు.



## డయల్ యువర్ డిఎం కి విశేష స్పందన

### వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వరంగల్ 2 డిపోలో బుధవారం జరిగిన డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి విశేష స్పందన లభించింది అని వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ అన్నారు. బుధవారం 12 గంటల నుండి ఒంటిగంట వరకు జరిగిన ఈ ప్రోగ్రాం లో పదిమంది ప్రయాణికులు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేశారు. అత్యధికంగా ములుగు జిల్లా నుండి 8 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. ప్రధానంగా పోట్లాపూర్ కి ప్రస్తుతం నడుస్తున్న ట్రిప్పు తో పాటు మరొక ట్రిప్పు అదనంగా కావాలని అడిగారు. అలాగే మరికొంతమంది ములుగు దగ్గర ఉన్న ఘట్టమ్మ పాయింట్ వద్ద బస్సు ఆపడం లేదని డిఎం దృష్టికి తీసుకొచ్చారు. దీనికి స్పందించిన డిపో మేనేజర్ రవిచందర్ పై సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని ఫోన్ చేసినవారికి హామీ ఇచ్చారు. డిపో మేనేజర్ యం. రవిచందర్ తో పాటు అసిస్టెంట్ మేనేజర్ భవాని, మరియు కస్టమర్ రిలేషన్స్ కోఆర్డినేటర్ శ్యాంసుందర్ లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ వరంగల్ 2 డిపో మేనేజర్ ని కలిసిన టి.ఎం.యూ నూతన కమిటీ

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : గురువారం అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టి.యం.యు) వరంగల్ 2 డిపో నూతన కమిటీ డిపో మేనేజర్ యం. రవిచందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రవిచందర్ మాట్లాడుతూ ఆర్టీసీని లాభాల బాటలో తేవడానికి అందరూ కృషి చేయాలని, రాబోయే మేడారం జాతర విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని. మన డిపోకు, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ పరిచయ కార్యక్రమంలో రీజినల్ అధ్యక్షుడు



ఎస్. కే. వై. పాషా, రీజినల్ కార్యదర్శి సి. హెచ్. జితేందర్ రెడ్డి, రీజినల్ చీఫ్ అడ్వైజర్ యం. ఎస్. రావు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.వి గోపాల్ లతో పాటు డిపో నూతన అధ్యక్షురాలు కల్పన, డిపో నూతన కార్యదర్శి మూడ్ రమేష్, గ్యారేజ్ సెక్రెటరీ ఆర్. ఎన్. రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ టి. శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జి శ్రీధర్, ఎన్ అబ్బయ్య, ముఖ్య సలహాదారులు బి. శ్రీనివాస్, బి. రాజేందర్, ఎల్. సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీవాణి, బివి రావు, కోశాధికారి వి. సురేష్, ప్రచార కార్యదర్శులు పి. ఎస్. కుమార్, కె.వి. గోపాల్, కే. సుమలత, డిపో కమిటీ ముఖ్య నాయకులు రజిత, పి. ఉమాదేవి పాల్గొన్నారు.

## తడిచెత్త, పొడిచెత్త, హానికరం చెత్త అవగాహనా కార్యక్రమం

కాజీపేట్ డిసెంబర్4(ప్రభాతవార్త) జి.డబ్ల్యూ.ఎం.సీ నగర మేయర్, గుండు. సుధారాణికమీషనర్, సీ.ఎం. హెచ్.ఓ,రాజారెడ్డి ఆదేశాల మేరకు 64 డివిజన్ మడికొండ ఉనికిచర్లలో స్థానిక కార్పొరేటర్ ఆవాల. రాధిక రెడ్డి, తడి చెత్త,పొడి చెత్త,హానికరం చెత్త వేరు వేరు చేసి ఇవ్వాలని ప్రతి ఇంటికి చెత్తను వేరు చేసి స్వచ్ఛ ఆటో కి ఇవ్వాలని, వలంటీర్స్ ని కేటాయించి,ప్రజలలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చేయి చేయి కలుపుదాం తడి చెత్తని మరియు పొడి చెత్తను వేరు చేద్దాం అనే నినాదంతో ముందుకు వెళుతూ స్వచ్ఛ వరంగల్ గా నిర్మిద్దాం అన్నారు. కార్పొరేటర్,సంబంధిత మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్, గోనెల. రవీందర్జవాన్లు,తిప్పారపు.సునీల్, కొట్టే. మల్లయ్య, వాలంటీర్స్, సిబ్బంది,కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# హమ్మయ్య దాహం తీరింది

**భగిరథ పైపు లీకేజీతో నీటి గుంతలు**

**కుక్కలకు దాహార్తి తీర్చుతున్న వైనం**

**కొత్త రోగాలకు నిలయంగా భగిరథ నీరు**

వరంగల్ సిటి డిసెంబర్4 ప్రభాతవార్త

నగర ప్రజలకు మంచినీటి సౌకర్యాలు అందిస్తున్న మిషన్ భగీరథ మంచినీటి పైప్ లైన్ లీకేజీలతో దర్శనం ఇస్తున్నాయి. వీధి కుక్కలకు దాహార్తిని తీర్చే నీటి గుంతలుగా మారాయి. కుక్కలకు, పందులకు ఏ కష్టం లేకుండా హమ్మయ్య ఈ రోజు దాహం తీరిందన్న చందంగా మిషన్ భగిరథ నీటి గుంతలు తయారయ్యాయి. వరంగల్‌ఖమ్మం జాతీయ రహదారి ఖిలా వరంగల్ మండలం హనుమాన్ విగ్రహం వద్ద నెలలు తరబడి మిషన్ భగీరథ మంచినీటి వృధాగ పోతున్నాయి. భగీరథ పైపులు లీకేజీలతో నీటి గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. కుక్కలకు, పందులకు దాహార్తిని తీర్చే కొలను గా మారుతున్నాయని స్థానికులు హేళన చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు నిత్యం దారెంట వెళ్ళుతు చోద్యం చూస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కుక్కలు, పందులు నీటిలో నిలబడి త్రాగడం వలన నీటి కలుషితం జరిగే ప్రమాదం ఉందని డివిజన్ వాసులు భయానికి గురు అవుతున్నారు. భగిరథ పైపులు అందిస్తున్న నీటి ద్వారా నగర ప్రజలకు కొత్త రోగాలు తెచ్చి పెట్టే నిలయంగా మారాయని పలువురు బల్దీయా తీరును విమర్శిస్తున్నారు.



# నిబంధనల మేరకు దివ్యాంగులకు అన్ని వసతులు అవకాశాలు కల్పిస్తాం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

నిబంధనల మేరకు దివ్యాంగులకు అన్ని వసతులు, అవకాశాలు కల్పిస్తాము"అని వీసీ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయం సెనెట్ హాల్‌లో గురువారం ఉదయం 10.30 గంటలకు "ఇంటర్నేషనల్ డే ఆఫ్ పర్సన్స్ విత్ డిఫరెంట్లీ ఏబుల్డ్ సందర్భంగా విశ్వవిద్యాలయ సెల్ ఫర్ డిఫరెంట్‌లీ ఏబుల్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, "నిబంధనల ప్రకారం దివ్యాంగులకు అన్ని వసతులు, అవకాశాలు కల్పించడానికి విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎ. రాజు కార్యక్రమాని కి అధ్యక్షత వహించారు. వీసీ ప్రతాప్ రెడ్డి కొనసాగిస్తూ, పరిపాలన భవనంలో లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రారంభించినట్లు, హ్యూమానిటీస్ బిల్డింగ్ మరియు దూరవిద్యా కేంద్రంలో కూడా త్వరలో లిఫ్ట్ సౌకర్యం



అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు తెలిపారు. "వైకల్యం అడ్డంకికాదు సంకల్పమే శక్తి' అని విశిష్ట అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యత గల లాప్‌టాప్‌లు అందజేస్తామని, పీజీ విద్యార్థులకు కూడా ఈ సదుపాయం కల్పించనున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయం అంతర్గత రవాణా కోసం దివ్యాంగులకు ప్రత్యేక వాహనం కోసం ప్రణాళికలు సమర్పిస్తామని చెప్పారు. దివ్యాంగుల కోసం అందుబాటులో ఉన్న పలు ప్రభుత్వ జీఓలను వినియోగించుకోవాలని, వికలాంగుల చట్టం అత్యంత శక్తివంతమైందని, అవమానాన్ని అలంకారంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాలక మండలి సభ్యురాలు డాక్టర్ కే. అనితా రెడ్డి, కాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు. చెస్, క్యారమ్ పోటీల విజేతలు బి. స్రవంతి, జి.రజిత, చి.గోపి, బి.రాంబాబు, చి. ఆంజనేయులు, బోస్కా నాగరాజు, ఎం. భూపాల్ రెడ్డి, ఎన్. చంద్రమోహన్, డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోద్ కు మెమెంటోలు అందజేశారు. తెలుగు విభాగంలో పీహెచ్‌డీ పూర్తిచేసిన శారద, 10వ ఆసియన్ పారా త్రైక్వాండో ఛాంపియన్ మాచర్ల కృష్ణవేణి లను శాలువాలతో సత్కరించారు.

# గొర్రెల చోరీలకు పాల్పడిన ముఠా అరెస్టు

**మామూనూర్ ఏసీపీ వెంకటేశ్**

వరంగల్ క్రైం డిసెంబర్ 4 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెల దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు నిందితులతో పాటు వీరికి సహకరించిన మరో నిందితుడిని గీసుగొండ పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల నుండి లక్ష అరవై వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన నిందితుల్లో నర్సంపేటకు చెందిన బాదవత్ సాయి చరణ్ ఆలియాస్ సిద్దు 19, పోచమ్మమైదాన్ కు చెందిన యం.డి గౌస్ పాషా18, కాశిబుగ్గకు చెందిన కోట విశ్వతేజ 18, ఇల్లందకు చెందిన రాయపురం సాయి 23, అంగడి వెంకన్న 45లు గా గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి మామూనూర్ ఏసీపీ వెంకటేశ్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుల మధ్య గతంలో పరిచయంతో వరంగల్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసి వున్న ఇండ్లల్లో ద్విచక్ర వాహనాలను చోరీలకు పాల్పడి పలుమార్లు జైలుకు పోయారు. నిందితులు తమ పంథాను మార్చుకోలేక గ్రామాల్లో వుండే గొర్రెలను చోరీ చేసి వాటిని విక్రయించడం మొదలు పెట్టారు. గ్రామాల్లో రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో సెల్ఫ్ డ్రైవ్ కారులను కిరాయికి తీసుకొని ఆ కార్లల్లో వచ్చి గొర్రెలను దొంగిలించి కారులోకి ఎక్కించుకోని పారిపోయేవారు. చోరీ చేసిన గొర్రెలను నిందితులు వర్ధన్న పేట ప్రాంతానికి చెందిన మాంస వ్యాపారం చేసే అంగడి వెంకన్నకు విక్రయించే వారు. నిందితులు ఇదే తరహాలో నాలుగు గొర్రెలను గీసుగొండ, మామూనూర్, మిల్స్ కాలనీ, మడికొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. గీసుకొండ పరిధిలో కొమ్మాల గ్రామ శివారులో ఇంట్లో ఎవరూ లేనిది గమనించి ఇంటి తాళం పగలగొట్టి 1,05,000 దొంగిలించారు. గీసుకొండ పరిధిలో జరిగిన చోరీలపై ఫిర్యాదులు రావడంతో కేసులు నమోదు చేసుకున్న పోలీసులు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించి ఉకల్ హవేళి క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించి కార్లలో ప్రయాణిస్తున్న నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలు అంగీకరించారు. నిందితులను పట్టు కోవడంలో ప్రతిభ కనబరిచిన గీసుగొండ ఇన్స్పెక్టర్ డి. విశ్వేశ్వర్, ఎస్.ఐ కె. కుమార్, కానిస్టేబుళ్ళు విజయ్, అరవింద్, సాయి, హరి, రజని కుమార్ ఇతర సహకరించిన సిబ్బందిని మామూనూర్ ఏసీపీ అభినందించారు.



## వరంగల్ వార్త

# సిఐటియూ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**మున్సిపల్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు సింగారపు కృష్ణ**

వరంగల్ సిటి డిసెంబర్4 ప్రభాతవార్త



కార్మిక సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తున్న సిఐటియూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మిక యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సింగారపు కృష్ణ పిలుపునిచ్చారు. ఉర్సు,కరీమాబాద్ మున్సిపల్ ఆవరణ లో కార్మికులతో కలిసి ఈ నెల 7నుండి 9వరకు మెదక్ లో జరుగుతున్న తెలంగాణ సిఐటియు రాష్ట్ర ఐదవ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ ఈ మహాసభలకుఅన్నిరంగాల కార్మికులు పెదఎత్తున హాజరై విజయవంతంచేయాలని పిలుపున్నారు.

# పార్ట్ టైం అధ్యాపకులను అన్నగా ఆదుకోండి

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను అన్నగా ఆదుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం అధ్యాపకుల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ వై.రాంబాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి డిసెంబర్ 7నాటికి రెండు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్వవిద్యాలయాలలో చాలీచాలని వేతనాలతో, ఆరు నెలల జీతాలతో పార్ట్ టైం అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం. గత దశాబ్ద కాలంగా ఎలాంటి అప్గ్రేడేషన్స్ లేకుండా విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.అలాగే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగానైనా ప్రతి నెలా పార్ట్ టైం అధ్యాపకులకి 50 వేల రూపాయల వేతనం హామీ పైన అయినా ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషు డాక్టర్ నరేంద్రనాయక్ డాక్టర్ బక్కి శ్రీనివాస్ డాక్టర్ బ్రహ్మం డాక్టర్ సంజీవ్ డాక్టర్ విజయకుమార్ డాక్టర్ ఏసుదాసు డాక్టర్ నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాండమైజేషన్ ద్వారా సిబ్బంది కేటాయింపు

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా తొలివిడత పోలింగ్‌కోసం సిబ్బందిని గురువారం ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ



ద్వారా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటిదశ పోలింగ్ కై ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ ఎన్నికల అబ్జర్వర్ రవి కిరణ్, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆధ్వర్యంలో జరిగింది.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా జరిగిన ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా మొదటి దశలో 3042 పిఒ, ఓ.పి.ఓ 3899, రెండవ దశ జరిగిన ర్యాండమైజేషన్ ద్వారా పిఒ. 1138, 1552 ఓపిఓ లను ఎంపిక చేశారు.

## పసరమడ్లను మోడల్ గ్రామంగా మార్చడమే నాలక్ష్యం

### - సర్పంచ్ అభ్యర్థి ప్రియాంక కరుణాకర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ మండలం పసరమడ్ల గ్రామంలో ఎన్నికలసందడిలో భాగంగా ఎస్సీ మహిళా అభ్యర్థి ప్రియాంక కరుణాకర్ గ్రామప్రచారంలో దూసుకెళ్లుతోంది. ఈసందర్బంగా ప్రియాంక కరుణాకర్ మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసం చేసి వచ్చిన తరువాత నా జ్ఞానం మా గ్రామ ప్రజల ఆశలతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీచేసేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ సమానంగా జీవించాలని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు అన్నారు. పసరమడ్ల గ్రామంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకుండా ఎదురుచూస్తున్న సమస్యలు చాలా ఉన్నాయని, అందులో తాగునీటికొరత, రోడ్లు, డ్రైనేజ్ దుస్థితి, పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాల లోపం, రైతులకు సరైన సహాయం లేకపోవడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని, మహిళలకు రక్షణ, ఆర్థికంగా బలహీనత కలిగి ఉన్నారన్నారు. మహిళల్లో శక్తి.. యువతలో ఉద్వేగంఉన్నాయని, వాటిని మనం ఉపయోగించుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించేది ఎన్నికల తరువాత కాదని, ఎన్నికల ముందునుంచే సేవలు మొదలు కావాలని ప్రియాంక కరుణాకర్ తెలిపారు. అభివృద్ధి అనేది మన ఊరి హక్కు అని, దానికోసం ఎవరో రావాలనుకునే లోపే మనలను మనం మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. " నేను వచ్చేది ఓటుకోసం కాదని.. నా గ్రామ భవిష్యత్‌కోసం వస్తున్నానని" అందుకోసం గ్రామ ప్రజలంతా కూడా ఆదరించాలని ప్రియాంక కరుణాకర్ కోరారు. అనంతరం చదువుకున్న అమ్మాయి బరిలోకి రావడం పసరమడ్ల అదృష్టం అని మహిళా సంఘాలు చెబుతున్నాయని, యువత అయితే మరో అడుగు ముందుకేసి గ్రామంకోసం పనిచేసే నాయకురాలు కావాలని, ఈసారి చదువు, ధైర్యం ఉన్న అమ్మాయికే ఛాన్స్ అంటూ బహిరంగ మద్దతు ప్రకటిస్తోంది.





## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం పరిశీలించిన కలెక్టర్

రఘునాథపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త : ఈనెల 11 న జరిగే మొదటి విడత ఎన్నికల సందర్భంగా ఆయా మండలాల్లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా క్షేత్ర స్థాయిలో గురువారం పరిశీలించారు.రఘునాథపల్లి




మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.సర్వీస్ ఓటరులకు పోస్ట్ ద్వారా చేస్తున్న పోస్టల్ బ్యాలెట్ పత్రాల పంపిణీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి తహసీల్దార్, ఎంపీడీఓ లకు పలు సూచనలు జారీ చేశారు.సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు.

## ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

రఘునాథపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త : మొదటి విడత జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ దూదిమెట్ల నరేష్



యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని గిద్దబండ తండాను పోలీసులు సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించి అక్కడి ప్రజలతో, వివిధ పార్టీ నాయకులతో ఎస్సై నరేష్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఎన్నికల కోడ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. పోలీసుల అనుమతి లేకుండా ఎన్నికలకు సంబధించి సభలు, సమావేశాలు నిర్వహించ రాదని ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించి ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించి నట్లయితే అలాంటి వారిపైచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## నామినేషన్ కేంద్రాలు తనిఖీచేసిన డీసీపీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలంలో ఎన్నికల సందడి మొదలైంది. గురువారం దేవరుప్పుల మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకున్న భద్రతా చర్యలను, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. డీసీపీ వెంట ఏసీపి అంబటి నర్సయ్య, సీఐ జానకిరామ్‌రెడ్డి, ఎస్సై సృజన్ కుమార్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బంది ఉన్నారు.






## దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి

తరిగొప్పుల, డిసెంబరు 4 ప్రభాతవార్త : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఉండి అన్నిరంగాల్లో రాణించాలని సమ్మిళిత విద్య కో-ఆర్డినేటర్ నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని పీఎం శ్రీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో మండల విద్యావనరులశాఖ అధికారి నెల్లుట్ల జానకి ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ దివ్యాంగుల



దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లలలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి పట్టుదల, ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం కోల్పోకుండా, దృఢ సంకల్పాన్ని అందిస్తూ, విద్యా, క్రీడ తదితర రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని కోరారు. దివ్యాంగులు తాము సంకల్పించుకున్న పనిలో ఆనందాన్ని పొందుతూ, జీవన శైలిలో మార్పు పెంపొందించుకొని వికలాంగత్వాన్ని అధిరోహించి ఉన్నత స్థాయి చేరాలని కోరుకున్నారు.అనంతరం వికలాంగులకు వారి సామర్థ్యం మేర నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టాస్ కో ఆర్డినేటర్ శంకర్ రావు, ఉల్లాస్ ఇంచార్జ్ విజయ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు నాగరాణి, నరేందర్,సంధ్య,కార్తీక్, ఐఈ ఆర్పి కరుణ, సిఆర్పి మహాలక్ష్మీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను ప్రోత్సహించాలి

బచ్చన్నపేట, డిసెంబరు 4 ప్రభాతవార్త : ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా గురువారం మండలకేంద్రంలోని భవిత సెంటర్లో వరల్డ్ డిజేబుల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఐఆర్పి కోఆర్డినేటర్ వేముల నాగరాజు మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రి వికలాంగుల పిల్లలపట్ల శ్రద్ధ వహించి చిన్నతనంలోనే వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి అందుకు తగినట్టుగా ప్రోత్సహించాలని కోరారు. గౌరవ ఎంపీడీవో మమతాభాయ్ మాట్లాడుతూ చిన్నతనంలోనే విద్యార్థుల యొక్క ఆసక్తులను గమనించి తల్లిదండ్రులు వారి ఆసక్తికి తగ్గట్టుగా ప్రోత్సాహాన్ని అందించాలని, ప్రభుత్వం అందిస్తున్నటువంటి సౌకర్యాలను వినియోగించుకొని భవిష్యత్తులో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా సిద్ధం చేయాలని ఉద్బోధించారు. మండల విద్యాధికారి వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న దివ్యాంగ పిల్లలు మండలకేంద్రంలోని భవిత సెంటర్‌ను సద్వినియోగం చేసుకొని ఇక్కడికివచ్చే డాక్టర్లను సంప్రదించి చిన్న చిన్న వైకల్యాలను అధిగమించవచ్చని అందుకు తల్లిదండ్రులు తమ తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఐఆర్పి నీరాజా రెడ్డి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# రిటైర్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి

**-ఎమ్మెల్యే దొంతికి**

**విన్నవించిన రిటైర్ ఉద్యోగులు**

నర్సంపేట,డిసెంబర్ 4,ప్రభాతవార్త

రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని మరియు ప్రతి నెల చెల్లింపులలో ప్రథమ ప్రాధాన్యత రిటైర్డ్ ఉద్యోగులకు కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి బకాయిలు చెల్లించుటకు ఒత్తిడి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి రిటైర్ ఉద్యోగులు గురువారం వినతి పత్రం అందజేశారు. 20 నెలలు గడిచినా చెల్లించకపోవడం వల్ల పెన్షనర్లు మానసికంగా కృంగిపోయి,తీవ్ర అనారోగ్యానికి గురియై రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 28 మంది ఉద్యోగ,ఉపాధ్యాయులు చనిపోయినారని, ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15000 మంది ఉద్యోగులు రిటైర్ అయినా కేవలం 1000 మందికి మాత్రమే



హైకోర్టు ఆదేశాల మేరకు మరియు వ్యక్తిగత ప్రయత్నాల ద్వారా రావడం జరిగింది. మిగతా 14000 మంది రిటైర్మెంట్ బకాయిలు రాక పెన్షనర్లు మానసికంగా కృంగిపోతూ, అనారోగ్యంతో బాధ పడుతూ కొంతమంది ఆసుపత్రులలో చికిత్స పొందుతూ లక్షలకొలది డబ్బు ఆసుపత్రులలో చెల్లించలేక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి 14000 కుటుంబాలను ఆదుకోవాలని, మాకు రావలసిన బకాయిలను మానవతా దృష్టితో ఆలోచించి తక్షణం పిఆర్సి 2020 ఏరియర్స్, జిపిఎఫ్,కమ్యూటేషన్, గ్రాట్యుటీ, సర్వీసులో ఉన్నప్పుడు చేసుకున్న సరెండర్ లీవులు,లీవు ఇన్కేష్మెంట్ లీవులు మొదలగునవి వెంటనే చెల్లించాలని కోరారు. దానికి ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి స్పందించి తప్పనిసరిగా బకాయిల చెల్లింపులో రిటైర్డ్ ఉద్యోగులకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ,త్వరగా చెల్లించడానికి ముఖ్యమంత్రి పై, ఫైనాన్స్ మంత్రి పై ఒత్తిడి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీధర్ల ధర్మేంద్ర, ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కందుకూరి దేవదాసు, ఎం.డి. మహబూబ్ అలీ, జాయింట్ సెక్రెటరీ ఎం.డి. అబ్దుల్ గఫార్, స్థానిక రిటైర్డ్ ఉద్యోగులు కె. యాకయ్య, బి.వి. ప్రసాద్, ఎం. మురళి, పి. కుమార్ రెడ్డి, సి. హెచ్. రామచంద్రయ్య, ఎస్. సాంబయ్య, ఎన్. వెంకట్రాం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు యాదగిరి సహస్ర ఎంపిక

దుగ్గొండి,డిసెంబర్ 4,ప్రభాతవార్త





మండల కేంద్రన ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన యాదగిరి సహస్ర జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల్లో మొదటి స్థానం సాధించిందని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ఎస్కే. అహ్మద్ అన్నారు. స్థానిక పాఠశాల్లో గురువారం సహస్రను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 1 నుండి 3వరకు కామారెడ్డి జిల్లా జుక్కల్‌లో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ పోటీల్లో 30కేజీ విభాగంలో బంగారు పథకం సాధించిందన్నారు. వచ్చేనెల జనవరి 10 నుండి జరుగు జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కుస్తీ పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఇదే పాఠశాలకు చెందిన యాదగిరి తేజన్ 52కేజీల విభాగంలో జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో రెండవ స్థానం సాధించడన్నారు. అన్నాచెల్లెలను ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్ శాలవాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. క్రమశిక్షణతో ఏ పనినైనా సాధించవచ్చును అని అన్నారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందన్నారు. పిడి ఐలయ్య, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యాదగిరి సుధాకర్, ఉపాధ్యాయులు సుశీల, మధు, కక్కెర్ల ప్రమోద్, శ్రీధర్, శంకర్, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి

నర్సంపేట,డిసెంబర్4,ప్రభాతవార్త



ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ అన్నారు. గురువారం వినియోగ దారుల సమాచార కేంద్రం కమిటీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. మోహన్ దాస్ మాట్లాడుతూ ఓటర్లు అందరూ ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వినియోగదారుల సమాచారం కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ వంద శాతం ఓటింగ్‌లో పాల్గొని ఓట్లు వేస్తేనే నిజమైన ప్రజా సేవకుడు గెలుపొంది ప్రజలను గ్రామాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. సగం 50శాతం మంది ఓటర్లే పాల్గొంటే అందులో కొంతమందిని ప్రలోభ పెట్టి ఓట్లు వేయించుకుంటే అవినీతిపరులు గెలిచి అవినీతి పనులు చేస్తూ గ్రామము,ప్రజల అభివృద్ధి అడ్డుకుంటారు. కాబట్టి అందరూ ఓట్లు వేయాలని మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలని ఓటర్లను కోరినారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ బెజ్జంకి ప్రభాకర్, ఎస్సీ ఎస్టి వినియోగదారుల కన్వీనర్ వెంకటస్వామి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ మైస వసంత, వెంకట్ రామ్ నరసయ్య మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావు

నర్సంపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కాంగ్రెస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శివకోటి యాదవ్ అన్నారు. ఇటీవల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏదైతే కోనసీమ ప్రాంతంలో రైతుల ఉద్దేశించి ప్రసంగిస్తున్న సమయంలో తన నోటి నుంచి జాలు వారిన “దిష్టి“ అనే పదాన్ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు వక్రీకరిస్తూ ఉద్దేశపూర్వకంగా పవన్ కళ్యాణ్ పై తీవ్ర విమర్శలతో ముకుమ్మడి దాడి చేయడాన్ని జనసేన పార్టీ తరఫున ఖండిస్తున్నామని అన్నారు. మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలను ప్రశ్నిస్తూ అసలు పవన్ కళ్యాణ్ మాట్లాడిన వాక్యలలో కోనసీమ పచ్చదనం




గురించి తెలంగాణ నాయకులు కూడా గొప్పగా మాట్లాడేవారు, కానీ ఎవరి దిష్టి తగిలిందో ఈరోజు కొబ్బరి చెట్లు మొండెంగా మారాయి అన్నారు. అంతేగాని ఈ వాక్యలలో అసలు పవన్ కళ్యాణ్ గారు ఎక్కడ తెలంగాణ ప్రాంతాన్ని గాని, తెలంగాణ ప్రజలను కానీ, కావాలని ఎవరిని గాని ఉద్దేశించి కక్షపూరితంగా దిగజారి మాట్లాడినా? తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు తమ గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. లేదంటే అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందన్నారు. అలాగే ఈ విషయం ప్రజలు లేవనెత్తిన అంశం కాదని, విద్వేషం కాదని, ప్రజల మధ్య చిచ్చు పెట్టే విషయం కూడా కాదని మరి కాంగ్రెస్ పార్టీ నేతలే ఎందుకు ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇలాగే పవన్ కళ్యాణ్ పై అడ్డగోలుగా మాట్లాడితే ఒకసారి ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ఎలా పతనం అయిందో తిరిగి ప్రత్యక్షంగా చూడాలని, వారు చేస్తున్న పావులు కదిపే రాజకీయం ఏదైతే ఉందో తప్పకుండా వారి రాజకీయ భవిష్యత్తుకి సమాధి కట్టబోతుందని ఈ సందర్భంగా జనసేన పార్టీ తరఫున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, గంగుల రంజిత్, షేక్ హుస్సేన్, బొబ్బ పృథ్వీరాజ్, కన్నం అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సభను విజయవంతం చేయాలి

నర్సంపేట,డిసెంబర్ 4 ప్రభాతవార్త




ఈనెల 5న నర్సంపేటలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన, బహిరంగ సభలను జయప్రదం చేయాలని బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరాపు రమేష్‌లు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పరిశ్రమలు ఏర్పాటుతో పాటు సంక్షేమ అభివృద్ధి లక్ష్యముగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలని అలాగే ఇప్పుడు జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రజలందరూ పనిచేయాలని పిలుపునిస్తూ ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి తోపాటు సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అందించాలని పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని బహుజన్ రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ తీర్మానించారు. ఈ సమావేశంలో బహుజన్ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల రవి, ముదిరాజు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు శ్రీరాముల పైడి, గునిగంటి రమేష్, ఎండి సాహిదా, మంచాల వెంకటేశ్వర్లు, కొండి రాజు, బురి సాంబ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాల పరిశీలన

చెన్నారావుపేట,డిసెంబర్4,ప్రభాతవార్త



మండలంలోని ఎన్నికల నామినేషన్ కేంద్రాలను అధికారులు గురువారం సందర్శించారు ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియ ఈనెల మూడు నుండి ఐదు వరకు జరిగింది. ఇందులో భాగంగా రెండో రోజు నామినేషన్ల ప్రక్రియను మండల స్పేయ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఎంపీడీవో వెంకట శివానంద్ పలు గ్రామాలకు వెళ్లి నామినేషన్ కేంద్రాలను సందర్శించారు నామినేషన్ల స్వీకరణ ఎలా జరుగుతుంది ఎలాంటి ఏర్పాట్లు చేశారో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు.

# సర్పంచ్ ఎన్నికల బరిలో సీనియర్ జర్నలిస్టు కుటుంబం

చెన్నారావుపేట,డిసెంబర్ 4,ప్రభాతవార్త



ఓ సీనియర్ జర్నలిస్టు కుటుంబం స్థానిక ఎన్నికల బరిలోకి దిగిన సంఘటన మండల కేంద్రం చెన్నారావు పేటలో నెలకొంది .గ్రామానికి చెందిన భూషబోయిన రాజేష్ పలు దినపత్రికలలో సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తున్నాడు. కాగా పత్రిక రంగంతోపాటు గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ ముందుకొచ్చారు. చెన్నారావుపేట సర్పంచ్ స్థానం జనరల్ మహిళకు రిజర్వు కావడంతో జర్నలిస్టు తన భార్య తేజశ్రీతో గురువారం సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త



బీసీలను మరో మారు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేయాలని చూస్తున్నదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 20 బీసీ కుల సంఘాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భూములను కేటాయించి 9 కోట్ల 50 లక్షల నిధులను విడుదల చేయటం జరిగిందన్నారు. మేము చేస్తున్న పోరాటానికి బీసీ జేఏసి కలసి రావాలని కోరారు. మోసపూరిత వాగ్ధానాలు,పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ బూటకం అని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో 50 కోట్లతో కన్వేన్షన్ హాల్స్, స్టడీ సర్కిల్, లైబ్రరీలు, బీసీ ఐక్యత భవనాలు, బీసీ సంక్షేమ కార్యాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందని, అదే విధంగా ప్రతి మండలంలో బీసీల కోసం నవోదయ విద్యాలయాలు, బీసీ గురుకులాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోల్లోజు దిలిప్‌కుమార్, పూసాల యుగేంద్రాచారి, బానోత్ మహేశ్వర్, బూక్య హరీష్, పండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ గౌడ్

-నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, బందోబస్త్ ఏర్పాట్ల పరిశీలన

మల్హర్‌రావు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ సందర్శించారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియను, బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కొయ్యూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా సహకరించాలని, ప్రతి ఒక్క పౌరుడు చట్టానికి లోబడి ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన అధికారుల మండలాధ్యక్షుడిగా రాసూరి శ్రీనివాస్

మల్హర్‌రావు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మల్హర్ రావు మండలకేంద్రమైన తాడి చర్లలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం గ్రామ పరిపాలన అధి కారుల అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు బందెల జితేందర్, జిల్లా జనరల్ సెక్రటరీ కొంద్ర జితేందర్ ఆదేశాల మేరకు జిపిఓ అసోసియేషన్ మండలాధ్యక్షునిగా రాసూరి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వైస్ ప్రెసిడెంట్‌గా మేడిపల్లి రాజు, జనరల్ సెక్రటరీగా గొట్టం నరేష్, కోశాధికారిగా సాదు సంపత్, ప్రచారకర్తగా మేడిపల్లి రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల తహశీల్దార్ రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలి

-ప్రతి ఒక్కరూ ఎన్నికల నియామవళిని పాటించాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్

-అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసులకు సూచన

మహముత్తారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం(అడవి ముత్తారం) మండలంలోని నామినేషన్ సెంటర్లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ సెంటర్ల వద్ద ఉన్న నామినేషన్ వేసే అభ్యర్థులతో మాట్లాడుతూ..అందరూ ఎన్నికల నియమావళిని పాటించాలని, ఎన్నికల్లో ఎటువంటి అవంతరాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అందరూ సహకరించాలని తెలియజేశారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేసి, సిబ్బంది అందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎస్పీ పర్యటనలో కాటారం డిఎస్పీ అమరగాని సూర్యనారాయణ కాటారం సీఐ ఈ.నాగార్జున రావు, మహముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ మహేందర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మహముత్తారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన ఇనుముల లక్ష్మయ్య సంవత్సరిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ కండెల లచ్చయ్య, మహాముత్తారం టౌన్ యూత్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు సకినాల పోషయ్య, చీటూరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం

-బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన

-కాటారం ఠాణాను ఆకస్మీకంగా తనిఖీ చేసిన ఎస్పీ సంకీర్త్

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

ఎన్నికల విధులపై కాటారం పోలీసులకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ దిశానిర్దేశం చేశారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీసు అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు, తగిన సూచనలు చేసి, సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ఎస్పీ పర్యటనలో కాటారం డిఎస్పి అమరగాని సూర్యనారాయణ, కాటారం సీఐ ఈ.నాగార్జున రావు, కాటారం ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## డీసీసీ అధ్యక్షున్ని సన్మానించిన ఐఎన్‌టియుసి నాయకులు

భూపాలపల్లి,డిసెంబర్04, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డీసీసీ అద్యక్షులుగా నియామకం అయిన బట్టు కర్ణాకర్‌ను గురువారం ఐఎన్‌టియుసి బ్రాంచీ నాయకులు ఘనంగా సన్మానించారు. డీసీసీ అద్యక్షులుగా నియామకం అయిన సందర్భంగా బట్టు కర్ణాకర్‌ను బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బి మధుకర్‌రెడ్డి ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. నాయకులు రమేష్, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొండి కుమార్ గెలుపు కోసం ప్రచారం

భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త



గణపురం మండలం చెల్పూర్ గ్రామ పంచాయతి 10వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటికి నిలిచిన కొండి కుమార్ తరపున ఆ పార్టీకి చెందిన నాయకులు, అనుబంద కార్మిక సంఘం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. వార్డులోని కాలనీలో కొండి కుమార్‌కు చెందిన గౌను గుర్తుకు ఓటు వేసి గెలపించాలని ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, కేంద్ర కమిటీ నాయకులు రత్నం అవినాష్, దేవరకొండ మధు, దాసరి రవి, బాషనపల్లి కుమారస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిభిరంను ప్రారంభించిన జీఎం

భూపాలపల్లి, డిసెంబర్04, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని పైలెట్ కాలనీలోని సింగరేణి పంక్షన్‌హాల్‌లో వైద్య శిభిరంను సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతిభ కాన్సర్ ఇనిస్టిట్యూట్ ఆద్వర్యంలో స్త్రీల సమస్యలు, కాన్సర్, గ్యాస్ట్రో ఎంటరాలజీ ఉచిత మెగా శిభిరంను నిర్వహించారు. సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ గౌతం పోట్రూ సలహా మేరకు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌రాజ్ సూచలన మేరకు వైద్య శిభిరంను నిర్వహించారు. వైద్య శిభిరంలో 200 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం కవీంద్ర, ఏసీఎంఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ గోపికృష్ణ, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు ఆసీఫ్‌పాష, మదుకర్‌రెడ్డి, సూపర్ స్పెషాలిటి డాక్టర్లు రాహుల్, నారాయణ్ మద్ది, అవినాష్ తిప్పని, సుమిత్రి తిప్పని తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో నిందితునికి ఐదేళ్ల జైలు శిక్ష

-వాదనలు విని శిక్ష విధించిన జడ్జ్ నాగరాజు

-శిక్ష పడడంలో ప్రతిభ కనబరిచిన వారినీ అభినందించిన ఎస్పీ సంకీర్త్

మహముత్తారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మహముత్తారం మండలం యామన్‌పల్లి గ్రామానికి చెందిన అట్టేం దేవిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన అన్న అట్టెం దేవేందర్‌ని కాటారంకు చెందిన డోంగిరి వంశీ వెల్డింగ్ షాప్ వద్ద జరిగిన చిన్న గొడవకు డోంగిరి వంశీ తన అన్న అయిన దేవేందర్‌ను ఇనుపరాడుతో కొట్టి చంపే ప్రయత్నం చేయగా దేవేందర్‌కు బలమైన రక్త గాయాలు అయినట్లు తెలిపారు. ఇట్టి విషయమై పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేయగా అప్పటి అడవి ముత్తారం ఎస్ఐగా ఉన్న సిహెచ్ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరము కోర్టు నందు హత్యాయత్నం నేరం కింద చార్జ్‌షీటు దాఖలు చేయగా ప్రభుత్వం తరఫున అడిషనల్ ఎస్‌పి ఎం.డి రఫిక్ తన వాదనలు వినిపించగా సాక్ష్యాధారాలను పరిశీలించిన



అసిస్టెంట్ సెషన్ జడ్జ్ ఏ.నాగరాజు గురువారం ముద్దాయి అయినా డోంగిరి వంశీకి ఐదు సంవత్సరముల జైలు శిక్ష, ఐదువేల రూపాయల జరిమానా విధించడంతో అట్టి ముద్దాయిని చర్లపల్లి జైలుకి తరలించడం జరిగిందని మహముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ముద్దాయికి శిక్ష పడడంలో ప్రతిభ కనబరిచిన అధికారులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.

## మల్హర్‌లో రెండో రోజు కొనసాగిన నామినేషన్‌ల జోరు

మల్హర్‌రావు, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మల్హర్‌రావు మండల వ్యాప్తంగా 15 గ్రామపంచాయతీలకు జరుగుతున్న స్థానిక పంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్, వార్డు మెంబర్‌ల పదవుల కోసం రెండో రోజు (గురువారం) నామినేషన్‌ల జోరు కొనసాగింది. మండలంలో ఏర్పాటుచేసిన 5 క్లస్టర్ కేంద్రాలలో తాడిచర్ల క్లస్టర్‌లో మూడు గ్రామపంచాయతీలకు గాను సర్పంచ్ పదవికి 5 నామినేషన్‌లు, వార్డ్ మెంబర్‌లకు 30, పెద్దతుండ్ల క్లస్టర్‌లో సర్పంచ్ పదవి 4 నామినేషన్‌లు, వార్డ్ మెంబర్‌ల పదవికి 10 నామినేషన్‌లు, కొయ్యూరు క్లస్టర్‌లో సర్పంచ్ పదవి 7 నామినేషన్‌లు, వార్డ్ మెంబర్‌ల పదవికి 24 నామినేషన్‌లు, వల్లెంకుంట క్లస్టర్‌లో సర్పంచ్ పదవికి 4 నామినేషన్‌లు, వార్డు మెంబర్‌ల పదవికి 16 నామినేషన్‌ల, ఆన్సాన్పల్లి క్లస్టర్‌లో సర్పంచ్ పదవికి 6 నామినేషన్‌లు, వార్డ్ మెంబర్‌ల పదవికి 14 నామినేషన్‌లను స్వీకరించడం జరిగిందని ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. గురువారం నామినేషన్‌ల స్వీకరణ పూర్తయ్యే సమయానికి మండలంలోని 15 గ్రామ పంచాయతీలు కలిపి సర్పంచ్ పదవికి 56 నామినేషన్‌లు, వార్డ్ మెంబర్‌ల పదవులకు 141 నామినేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## వికలాంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ వీరయ్యకు ఆత్మీయ సన్మానం

డిసెంబర్ 4, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



పెరిక కులస్తులు ఐక్యంగా ఉంటే అభివృద్ధి సులభమని, ఆ దిశగా తెలంగాణ పెరిక కుల పెద్దలు ఆలోచన చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమానికి హాజరైన వీరయ్యను కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విభాగాధిపతి సంగని మల్లేశ్వర్ తన ఇంటి వద్ద గురువారం ఏర్పాటు చేసిన మర్యాదపూర్వక సమావేశంలో పెరిక కుల పెద్దలతో ఆయన మాట్లాడారు. సేవే ప్రధాన లక్ష్యంగా వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో జి ఓ లను తీసుకొచ్చి, ఎంతో మందికి మేలు చేస్తున్నానని, పెరిక కులస్తులకు కార్పొరేషన్ సాధనలో కూడా నా వంతుగా కృషి చేశానని, ప్రభుత్వం తరపునుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. తెలంగాణ పెరిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సాయిని నరేందర్, రాష్ట్ర నాయకులు అప్పని సతీష్, చింతం ప్రవీణ్ కుమార్, దిడ్డి ధనలక్ష్మి, ముడిదే వెంకటేశ్వర్లు, సందేశాని నరేష్, అచ్చె పరమేశ్వర్, బొల్ల వీరప్రసాద్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, బెడిదే అనిల్, బెడిదే వెంకన్న, దొంగరి శ్రీనివాస్, బోలుగొడ్డు శ్రీనివాస్, సంగని నాగార్జున, శ్రీరామ్ వీరయ్య తదితరులు పాల్గొని వీరయ్యకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

### భవన నిర్మాణ రంగాల కార్మికులకు

# అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

టి బి ఎన్ ఆర్ కె ఎస్ ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్

ధర్మసాగర్ డిసెంబర్ 4( ప్రభాతవార్త):

2024 కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని బి.ఎన్.ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ గురువారం పత్రికా ముఖంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేయడం సిగ్గుచేటనీ నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మళ్ళీ అమలు చేయాలనీ కార్మికుల శ్రమను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న మోదీ అమిత్ షా లు నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం రద్దు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి దృష్టికి తీసుకెళ్తామనీ కార్మికుల కోసం ఎంతటి పోరాటాలకైన సిద్ధమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్మికుల పరిహార చట్టం 2019 పారిశ్రామిక సంబంధాల చట్టం 2020 సామాజిక భద్రతా చట్టం2020 వృత్తి భద్రత (ఆక్యుపేషనల్ సేఫ్టీ) ఆరోగ్యం (హెల్త్) పని ప్రదేశాల్లో పరిస్థితులు (వర్క్‌ప్లేస్ ఎన్విరాన్మెంట్) చట్టం 2020 నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అని అన్నారు.నాలుగు కోడ్ లు అమల్లోకి వస్తే కార్పొరేట్ సంస్థలకు కార్మికుల శ్రమశక్తిని చౌకగా అందించడం అవుతుందని అన్నారు. కొత్తగా వచ్చిన లేబర్ కోడ్‌ల వల్ల యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు ఉండదని న్యాయమైన సమస్య పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కు ను కూడా కాలరాసేలా ఉన్నాయని అన్నారు.లేబర్ కోడ్ ల నోటిఫికేషన్లను వెనక్కి తీసుకోవాలనీ అధికారం ఉందనీ నరేంద్ర మోదీ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారనీ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న



నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు నష్టం కలిగించడంతో పాటు కార్పొరేట్ సంస్థలకు మా కార్మికుల శ్రమ శక్తిని మోడీ దోచిపెడుతున్నారనీ ఉత్పత్తిలో కీలకమైన కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ కూలీల ప్రయోజనాల కంటే పెట్టుబడుదారులు కార్పొరేట్ల ప్రయోజనాలే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందనడానికి లేబర్ కోడ్స్ అమలే నిదర్శనమనీ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి యావత్ కార్మికులను దెబ్బతీసే విధంగా గతంలో ఎనిమిది గంటలు పనిచేసే వాళ్లు ఇప్పుడు 12 గంటలు పనిచేయవలసి వస్తుందనీ రోజు రోజుకి బిజెపి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా ఈ దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం ఉండకూడదని బిజెపి పార్టీ వాళ్లు రాసిన రాజ్యాంగమే నడవాలి అనే విధంగా కేంద్రం వ్యవహరిస్తుంద అన్నారు.ఈ నాలుగు లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోకపోతే కార్మికులను సంఘటితం చేసి కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచే విధంగా ధర్నాలు రాస్తారోకోలు చేపడతాము అని అన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారం మండల కేంద్రంలో దొంగలు హల్‌చల్

మూడు విద్యుత్ మోటర్లు ఎత్తుకెళ్లిన దొంగలు

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 4.

మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న రైతుల వ్యవసాయ విద్యుత్ మోటార్లను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.మండల కేంద్రంలోని స్మశానవాటిక రోడ్డులో దూదిపాల రమాదేవి,కొత్త లక్ష్మణరావు,పరస రవి వ్యవసాయ క్షేత్రాలను దోమకొండ యాదగిరి, కుంసోత్ శ్రీను కౌలుకు తీసుకొని పంట సాగు చేస్తున్నారు.బుధవారం రాత్రి మూడు 5 హెచ్ పి విద్యుత్ మోటార్లు దొంగలు విద్యుత్ వైర్లను తొలగించి, మోటార్లతో సహా ఎత్తుకెళ్లినట్లు బాధిత రైతులు తెలిపారు.గురువారం ఉదయం వారి వ్యవసాయ క్షేత్రాల వద్ద విద్యుత్ మోటర్లు లేకపోవడంతో దొంగలు ఎత్తికెళ్లినట్లు విషయం రైతులు గమనించినట్లు తెలిపారు.దీనిపై గురువారం స్థానిక పోలీస్ స్టేషనులో కౌలు రైతులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు

మహబూబాబాద్ టౌన్. ప్రభాత వార్త. డిసెంబర్ 4



మండలంలోని ఈదుల పూస పల్లి గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణంలో మహబూబాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువుల దుకాణంలో రైతులకు సరఫరా చేస్తున్న ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్, స్టాకు బోర్డు పరిశీలించారు. రైతులకు మండల వ్యవసాయ అధికారి అందజేసిన ఎరువుల కార్డు ద్వారా మాత్రమే మండలంలోని రైతులకు ఎంఆర్పి ధరకు అందించాలని దుకాణం యజమానికి ఆదేశాలు ఇచ్చారు. ఎరువుల అమ్మకంలో తేడాలు రాకుండా చూడాలని నేనుచో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన ట్రైబల్ విద్యార్థులు

-అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



నవంబర్ 30 నుండి డిసెంబర్ 2 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు చరణ్, రామ్ తేజ అత్యంత ప్రతిభ కనబర్చి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి తెలిపారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు గోల్డ్ మెడల్ సాధించినందుకు క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ బలరాం, పీడి మహేందర్, పీఈటి శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపి అభానందించారు.

## హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు : ఉద్యమకారులు

నర్సింహులపేట,డిసెంబర్04 (ప్రభాతవార్త)

డిమాండ్లు నెరవేర్చేవరకు పాదయాత్ర ఆగదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య గౌడ్ అన్నారు.గురువారం



ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాటం చేసిన ఉద్యమ కారుల డిమాండ్లను నెరవేరుస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చలేదని,ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ సీనన్న ఆధ్వర్యంలో శ్రీకాంతవారి పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య సలహాదారుడు బొమ్మగాని వెంకన్న,ఆకుతోట సాయి కృష్ణ,బానోతు రమేష్,అంబరీష, నరసయ్య,గండి సతీష్,కోట వెంకటయ్య ఖజామియ,గండి సతీష్, కొండబత్తిని అనసూర్య తదితరులు ఉన్నారు

## ప్రజలు ఆదరిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గూగుల్ క్రాంతి

నరసింహుల పేట డిసెంబర్ 4 (ప్రభాతవార్త)



ప్రజలు ఆదరించి తనని గెలిపిస్తే బాస్ తండ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి క్రాంతి అన్నారు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ అనంతరం ఆమె మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో గ్రామంలో ప్రతి తండ తండకు సిసి రోడ్లు డ్రైనేజీ త్రాగునీటి సమస్య లేకుండా పరిష్కరించడంతోపాటు గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొన్నారు.

## తండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

నర్సింహులపేట,డిసెంబర్04 (ప్రభాతవార్త)



తండా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని భూక్య వినోద అన్నారు.గురువారం మండలంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీకి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేశానని ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కెసిఆర్ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు.మా పాలన మాకేనని గిరిజనులకు అధికారం ఇచ్చిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు.ఆదరించి గెలిపించాలని కోరారు.

## అల్ఫోర్స్ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్, (ప్రభాతవార్త):

క్రీడలతో చాలా లాభాలు ఉంటాయని ప్రధానంగా విద్యార్థులకు చాలా ఉపకరిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు జాతీయస్థాయి ఎస్జీఎఫ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ప్రపంచంలోని శక్తివంతమైన క్రీడలలో బాస్కెట్బాల్ క్రీడ ఒకటని, విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు.

## కొణిజేటి రోశయ్య వర్ధంతి

కరీంనగర్ కలెక్టరేట్,(ప్రభాతవార్త):

కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ



ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏవో సుధాకర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## హిజ్రాలతో సర్పంచ్ అభ్యర్థి ప్రత్యేక పూజలు....

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నల్ల నాగరాణి అలియాస్ దేవిక,వెంకటేష్, గ్రామ సమీపంలో గల శ్రీ దత్తాత్రేయ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మహాత్మ



నగర్ సర్పంచిగా నల్ల నాగరాణి దేవిక నామినేషన్ దాఖలు చేయగా గురువారం ముత్తయిదులకు బొట్టుపెట్టి సర్పంచిగా విద్యావంతురాలైనా తనను గెలిపించాలని ప్రచారం మరూ చేశారు. తనను గ్రామస్తులు ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గ్రామంలో సిసి రోడ్ల, తో పాటు డ్రైనేజీ, వ్యవస్థను మారుస్తానని అలాగే యువకులకు జిమ్ సెంటర్, క్రీడా గ్రౌండ్,ను ఏర్పాటు చేస్తానని తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.చదువుకున్న విద్యావంతులకు ఓటేసి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా పాటుపడాలని యువత ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మందుకు నోటుకు బానిసైతే తమ గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని అలా కాకుండా నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భావిక, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఊటూర్ ఇసుక క్వారీ వద్ద యువకుల ఆందోళన..

మానకొండూర్, (ప్రభాతవార్త):

మానకొండూర్ మండలంలోని ఊటూర్ గ్రామంలో ఇసుక క్వారీ2 వద్ద గ్రామ యువకులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోని మానేరు వాగులో నుండి వందలాది వాహనాలు ఇసుక లారీలు గ్రామంలో నుండి ప్రయాణించడంతో మానేరు వాగులోని వ్యవసాయ పైపులైన్లు తాగునీటి పైప్లైన్లు ధ్వంసం అవుతున్నాయని ఆరోపించారు. వాహనాల రాకపోకలతో ఇండ్లలోకి దుమ్ము ధూళి చేరి రోగాల పాలు చెబుతున్నామని తెలిపారు. గ్రామ సమస్యలను క్వారీ నిర్వాహకులు పట్టించుకోకుంటే ఇసుక లారీలను అడ్డుకుంటామని గ్రామ యువకులు హెచ్చరించారు.



# తొర్రూరు వార్త

## నువ్వొక రోజు..నేనొక రోజు

### తండాలనే ఎంచుకుంటున్న దుమ్మా ఉపాధ్యాయులు

### నలుగురు విద్యార్థులకు.. ఇద్దరు ఉపాధ్యాయులు

నర్సింహులపేట,డిసెంబర్ 04

ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల మేరకు సమయపాలన పాటించడంతోపాటు పాఠశాలలను బలోపేతం కోసం ప్రభుత్వం అనేక నిధులు కేటాయించి పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ



పాఠశాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ దీనిని ఆచరించే ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం పాటు నిబంధన మేరకు 20మంది విద్యార్థులు ఉన్న చోట ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండాల్సిన విద్యాశాఖ నిబంధనలను మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల విద్యాశాఖ అధికారులు ఆ నిబంధనలను పాటించుకోవడం లేదు.గురువారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం దానుతండా ప్రాథమిక పాఠశాల సందర్శనకు వెళ్లగా..ఆరుగురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు.హాజరయ్యేది మాత్రం ఒక్కరే ఉపాధ్యాయుడు.నలుగురు విద్యార్థులు.వీరికి బోధించాల్సిన ఈ ఇద్దరు ఉపాధ్యాయులు ఏ ఒక్క రోజు సక్రమంగా వచ్చిన సందర్భాలు లేవు.నువ్వొక్క రోజు.. నేను ఒక్కరోజు అంటూ ఒకరు సెలవు పెట్టకుండానే ఒకరు సెలవులో ఉన్నారంటూ వచ్చిన వారికి సమాధానం చెబుతారు.ఈ విషయంపై స్థానిక మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్ రావును వివరణ కోరగా..ఆ ఉపాధ్యాయుడు సెలవులో లేడంటూ సమాధానం చెప్పాడు. ఇలా జరుగుతుండడం పై జిల్లా విద్యాశాఖ అధికారులు ఆ ఉపాధ్యాయులపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళి

కరీంనగర్ కార్పొరేషన్, (ప్రభాతవార్త):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ రోశయ్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నగరపాలక సంస్థ పలు విభాగాల అధికారులు, ఉద్యోగ సిబ్బంది ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ రోశయ్య స్వాతంత్ర్య యోదుడిగా పేరు తెచ్చుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పలు శాఖలకు మంత్రిగా పని చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సువార్త, డిప్యూటీ కమీషనర్ ఖాదర్ మొహియుద్దీన్, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీ ఆర్ ఎస్ లో చేరికలు

*గంగారాం డిసెంబర్ 4,ప్రభాతవార్త*

మండలం లో చింతగూడ గ్రామంలో, ఈసం వెంకన్న, ఈసం రాజు,



రెండు కుటుంబాలు గంగారాం బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య కండువా కప్పి ఆహ్వాణించారు ఈ కార్యక్రామమంలో మండల నాయకులు గోగ్గేలా లక్ష్మయ్య, రఘుపతి బుచ్చయ్య కల్తీ సంపత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## గంగారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

*గంగారం డిసెంబర్ 4,ప్రభాతవార్త*

గంగారాం మండల కేంద్రంలో గురువారం జీసిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక తహసీల్దార్ బాలకిషన్



ప్రారంభించారు ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం,కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన ధర 2360,బోనసు 500తో కలిపి మొత్తం 2860 రూపాయలను నేరుగా రైతుల ఖాతా లో జమ చేయబడునని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో, ఏ ఈఒ కిషోర్, గ్రామ పెద్దలు బుర్కా యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## రాజనపల్లి సర్పంచ్ ఏకగ్రీవం మండలంలో 36 వార్డులు ఏకగ్రీవం

*గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలో తొలి విడతలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవికి బోణి అయింది. మండలంలోని రాజనపల్లి గ్రామంలో సర్పంచ్ బరిలో నిలిచిన వారిలో ఒక్కరు మినహా మిగిలినవారు తమ నామినేషన్లు ఉపసంహరించుకోగా జాటోతు మంగ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఈ గ్రామ సర్పంచ్ పదవి కోసం తొలుత తొమ్మిది మంది నామినేషన్లు దాఖలు చేసారు. గ్రామంలో రాజకీయ పార్టీ శ్రేణుల మధ్య జరిగిన చర్చలు, ఒప్పందాల నేపథ్యంలో ఎనిమిది మంది బుధవారం తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. అదేవిధంగా గ్రామంలోని 8 వార్డులకు గాను నాలుగు వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. సర్పంచ్ ఏకగ్రీవ ఎన్నికతో రాజనపల్లి గ్రామంలో సంబురాలు జరుపుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని 41 గ్రామపంచాయతీల పరిధిలో 354 వార్డులు ఉండగా అందులో 36 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఇంకా 318 వార్డులకు పోలింగ్ జరగనుంది. ఇందులో చిర్రకుంటతండా, జంగుతండా గ్రామపంచాయతీల వార్డులన్నిటికి ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఇంకా రాజనపల్లిలో 4, బొద్దుగొండలో 5, పాటిమీదితండాలో 1, ఊట్లలో 1, కొల్లాపురంలో 1, తెజావత్‌రాంసింగ్‌తండాలో 2, చకృతండాలో 1, ఎర్రకుంటతండాలో 1, వెంగంపేటలో 1, పొనుగోడులో 1, హరిచందుతండాలో 2 వార్డులు ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు.



## హోరాహోరీగా పంచాయతి సర్పంచ్‌ల పోరు

### 40 పంచాయతీల సర్పంచ్‌లకు 120 మంది

*గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలో పంచాయతి ఎన్నికల పోరు హోరాహోరీగా సాగనుంది. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ తర్వాత ఈనెల 3 సాయంత్రం బరిలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు జరగడంతో గురువారం ఉదయం నుండి తమ ప్రచార హోరు పెంచారు. మండలంలో 41 గ్రామపంచాయతీలకు తొలి విడతలో ఎన్నికలు జరుగుతుండగా సర్పంచ్ పీఠాలు దక్కించుకునేందుకు ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తులు, సర్దుబాట్ల వ్యవహారం సానుకూలం కావడంతో మెజారిటీ పంచాయతీల్లో పొత్తుల పోటీ నెలకొని ఉంది. కొన్ని పంచాయతీల్లో పొత్తుల ఎత్తులు కుదరకపోవడంతో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులందరూ బరిలోనే నిలిచి పోరుకు సిద్దమయ్యారు. గ్రామాల్లో కొన్ని చోట్ల కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను ఎదుర్కొనేందుకు బిజెపి, బిఆర్ఎస్‌లు చెట్టాపట్టాలు వేసుకోగా బిఆర్ఎస్ అభ్యర్థులు పోటీలో ఉన్న చోట కాంగ్రెస్ కూడా మద్దతుగా ఓ చెయ్యివేస్తోంది. కాంగ్రెస్‌లోని మరోగ్రూపు నుండి బరిలో నిలుస్తున్న అభ్యర్థులకు కూడా పొత్తుల ఒప్పందంతో కొన్ని సీట్లతో సర్దిపెట్టుకొని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తమ మద్దతునిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్‌లోని రెండు గ్రూపుల మధ్య పంచాయతి పోరు ఉండడం గమనార్హం! మొత్తానికి పార్టీల విచిత్ర పొత్తుల మధ్య మండలంలో ఈసారి పంచాయతి ఎన్నికల పర్వం కొనసాగుతోంది. ప్రస్తుతం 40 పంచాయతి సర్పంచ్‌లకు ఒక గ్రామంలో ఆరుగురి మధ్య పోటీ ఉండగా మూడు గ్రామాల్లో పంచముఖ పోటీ, ఆరు గ్రామాల్లో చతుర్ముఖ పోటీ, 15 గ్రామాల్లో త్రిముఖ పోటీ, 15 గ్రామాల్లో ద్విముఖ పోటీ ఉంది. గూడూరు మండల కేంద్రంలో మేజర్ పంచాయతి సర్పంచ్ పదవికి ముఖాముఖిగా హోరాహోరీ పోరు నెలకొంది. ఎస్టీ మహిళకు కేటాయించిన ఈ స్థానానికి మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ భార్య నూనావత్ అనిత, మాజీ వార్డు సభ్యుడు, డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు భార్య మాజీ వార్డు మెంబర్ వాంకుడోతు సునితలు బరిలో ఉన్నారు. మండలంలోని అప్పరాజుపల్లిలో అజ్మీర భరత్, భూక్య చందర్, మాలోతు బాలాజీ, అయోధ్యాపురంలో భూక్య సుహాసిని, భూక్య ఉమ, పడిగె లలిత, భూపతిపేటలో అజ్మీర స్వామి, భూక్య నర్సింహ, భూక్య హేమ, నున్సావత్ రవికుమార్, బొద్దుగొండలో బండ కృష్ణ, గుగులోతు ధర్మరాజు, బొల్లెపెల్లిలో బట్టు సారయ్య, బానోతు మహేష్, బ్రాహ్మణపల్లిలో దారావత్ సునిత, దారావత్ కమల, చిన్నఎల్లాపురంలో డిఎస్ బాజు, గుగులోతు నీల, చిర్రకుంటతండాలో బానోతు ఈర్య, తాటి బుచ్చయ్య, దామరవంచలో నూనావత్ స్వాతి, సనప సుజాత, దుబ్బగూడెలో బానోతు లోకేష్, దారావత్ బాలోజి, నునావత్ సురేష్, ఏపూరులో బానోతు రామన్న, బానోతు మానిష, వాంకుడోతు మౌనిక, వాంకుడోతు చందులాల్, వాంకుడోతు వీరన్న, గాజులగట్టులో బట్టు మౌనిక, సనుప స్వరూప, గన్యచకృతండాలో భూక్య వినోద, బోడ నీల, బోడ వీరమ్మ, బాదావత్ తార, గోవిందాపురంలో మూడు విజయ, బానోతు రమ, గుండెంగలో భూక్య కవిత, బోడ రాజి, హరిచందుతండాలో డిఎస్ బాలు, బోడ సుమిత్ర, జగన్నాయకులగూడెంలో బానోతు కల్పన, పెనుక లక్ష్మి, నూనావత్ సంత్రి, సోలం రాధ, జంగుతండాలో భూక్య అరుణ, బానోతు రవి, భూక్య మంగిలాల్, కొర్ర దేవ, కోబల్‌తండాలో బానోతు సునిత, బానోతు అనూష, భూక్య చందన, బోడ కవిత, లావుడ్య లలిత, కొల్లాపురంలో భూక్య సత్యమ్మ, లావుడ్య పార్వతి, పాయం మంజుల, లైన్‌తండాలో అజ్మీర రజిత, దారావత్ సక్కి, దారావత్ సాల్కి, గుగులోతు మానస, వాంకుడోతు పుష్ప, మూడు సాకి, లక్ష్మీపురంలో అజ్మీర పద్మ, మాందాటి సరోజన, తేజావత్ శిరీషా, వాంకుడోతు బుజ్జి, మచ్చర్లలో చుంచ బాలయ్య, కొటెం వెంకటేష్, కొటెం వసంత, మదనాపురంలో బోడ పద్మ, మాలోతు బూలి, మర్రిమిట్టలో బానోతు పున్నంచందర్, బానోతు విజయ్‌కుమార్, మట్టెవాడలో రేగ సుజాత, వాసం వీరస్వామి, నాయకపల్లిలో చాపల నాగేశ్వర్, గంధం కొమురమ్మ, గుండెల వీరన్న, ఊట్లలో ఈక యాకలక్ష్మి, గుగులోతు ప్రమీల, సబావత్ భారతి, పడమటితండాలో అజ్మీర వెంకన్న, తేజావత్ భాస్కర్, తేజావత్ కొమ్మాలు, పాటిమీదితండాలో బానోతు రమేష్, బానోతు వీరన్న, దారావత్ వీరన్న, పొనుగోడులో గుగులోతు అశ్విని, బానోతు మమత, తేజావత్ మంజుల, రాములుతండాలో బాదావత్ రమేష్, నూనావత్ శ్రీకాంత్, చకృతండాలో గుగులోతు పద్మ, నూనావత్ ఉమ, బానోతు సుజాత, సీతానాగారంలో గుగులోతు బాలాజి, జాటోతు హంజా, భూక్య మంగిలాల్, వాసం పొట్టయ్య, శ్రీహనుమాన్‌తండాలో అజ్మీర రమేష్, భూక్య రాజేష్, తీగలవేణిలో దారావత్ జ్యోతి, దారావత్ రాజు, దారావత్ బాలు, సోలం సాంబయ్య, సోలం సత్తయ్య, తేజావత్‌రాంసింగ్‌తండాలో బానోతు సుమలత, భూక్య జ్యోతి, బోడ సరోజ, వెంగంపేటలో బాదావత్ శ్రీను, గుగులోతు జవహర్, పాల్త్య సుంరేందర్, ఎర్రకుంటతండాలో గుగులోతు రమ్య, లావుడ్య సరిత, మూడు సునితలు పోటీలో ఉన్నారు.




## ఏఐసిటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత.

*కేసముద్రం డిసెంబర్ 4 ప్రభాతవార్త*

కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావుకు ఏ ఐ సి టి యు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లోనే వ్యాపారస్తులు సరుకులు కొనుగోళ్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ హమాలీలు,!!బండి హమాలీలు,!! దడువాయిలు వ్యవసాయ



మార్కెట్ మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని కానీ వ్యాపారస్తులు వే బ్రిడ్జిల ద్వారా టన్నుల కొద్దిగా సరుకులు కొనుగోలు చేయడం వాటిని స్థానికేతర కార్మికులను నియమించుకొని పనులు చేయించుకోవడం జరుగుచున్నదని వారు అవలంబిస్తున్న విధానాల మూలంగా వ్యవసాయ మార్కెట్ కు రావలసిన సరుకు లు రాకపోవడంతో కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన అన్నారు.!! అదేవిధంగా స్థానికేతర కార్మికులను నియమించుకొని స్థానిక కార్మికులను క్రమేణ వెల్లగొట్టుచున్నారని,!!స్థానిక కార్మికులు వలస కార్మికులుగా మారిపోవుచున్నారని ఆయన అన్నారు.!!ఇప్పటికైనా వే బ్రిడ్జిల ద్వారా కొనుగోలు చేసే పద్ధతిని నియంత్రించాలని వ్యవసాయ మార్కెట్ ను కాపాడుకోవాలని ఆయన అన్నారు.!!వ్యవసాయ మార్కెట్లోనే క్రయవిక్రయాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని,!!ఆ విధంగా జరగనిచో వ్యవసాయ మార్కెట్ ను కాపాడుకోవడంలో భాగంగా ఆందోళనలు చేపడతామని ఆయన తెలియజేశారు.!!ఈనాటి ఈ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నవారు:!! ఏఐసిటియు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి,!! వేల్పుల వెంకన్న,!!రమణ బోయిన సురేష్,!! బోడ వీరన్న నాయక్,!! సామ శ్రీనివాసరెడ్డి,!! గుగులోతు రాజు,!! గుగులోతు లక్ష్మణ్,!! నేరడ వీరస్వామి,!! సాంబ,!! లాకవతు రవి తదితరులు పాల్గొన్నారు.!!

## ఎన్నికల నిబంధనలు ఖచ్చితండా పాటించాలి

*గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

పంచాయతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల శ్రేణులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరిగేలా చూసుకోవాలని గూడూరు సిఐ సూర్య ప్రకాష్ కోరారు. పంచాయతి ఎన్నికలపై గూడూరులో గురువారం మండలానికి చెందిన అన్ని రాజకీయపార్టీల నాయకులు, అభ్యర్థులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పలు సూచనలు చేసారు. ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, దీనిని ఉల్లంఘించి ఎవరు కూడా వ్యవహరించవద్దని అన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే చర్యలకు పాల్పడవద్దని, నిబంధనలను అతిక్రమించి వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణ, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# శీతాకాలంలో డ్రైవర్‌లు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పొగమంచు కారణంగా రోడ్లపై దృష్టి మందగించడం, వాహనాలు, పాదచారులు, సిగ్నల్స్ స్పష్టంగా కనిపించకపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో చిన్న నిరక్ష ్యంల్ల కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున డ్రైవర్లు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎస్పీ వెల్లడించిన ముఖ్య సూచనల మేరకు పొగమంచు కారణంగా ప్రయాణం ఆలస్యమయ్యే అవకాశం ఉన్నందున కొంచెం ముందుగానే బయలుదేరాలని, అతివేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలని, హైబీమ్ వలన పొగమంచు కాంతిని చెదరగొట్టి దృష్టి తగ్గించే ప్రమాదం ఉన్నందున లోబీమ్ లైట్లు మరియు ఫాగ్ లైట్లు ఉపయోగించాలన్నారు. ముందు వెళ్తున్న వాహనం స్పష్టంగా కనిపించకపోవడాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షి త దూరం పాటించాలని, రోడ్డుపై స్పష్టత లేని పరిస్థితుల్లో లేన్ క్రమశిక్షణను తప్పకుండా పాటించాలన్నారు. అవసరమైతే కొద్దిగా కిటికీ అద్దాలు దించి దృష్టి మెరుగుపర్చుకోవాలని, పొగమంచు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కొంతసేపు వాహనాన్ని ఆపి, పరిస్థితి సరిగా ఉన్న తర్వాత మాత్రమే ప్రయాణం కొనసాగించాలని సూచించారు. వాహనం ముందు-వెనుక అద్దాలు, వైపర్లు, డీ ఫ్రాస్టర్లు శుభ్రంగా మరియు సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని, మలుపులు, మారే దిశలలో ముందుగానే ఇండికేటర్లు ఇవ్వాలని, రోడ్లు తడిగా, స్లిప్పరీగా ఉండే అవకాశం ఉన్నందున సడన్ బ్రేకింగ్‌ను నివారించి, నెమ్మదిగా బ్రేక్ వేయాలన్నారు. చలికాలంలో రోడ్డు భద్రత ప్రతి డ్రైవర్ బాధ్యత అని, ప్రతి ఒక్కరూ ఈ సూచనలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

**- స్ట్రాంగ్‌రూం ప్రక్రియ పరిశీలన**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :



రాష్ట్ర ఎన్నికలసంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.గురువారం జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా ఆధ్వర్యంలో మొదటిదశ పోలింగ్‌కి కావాలిసిన బ్యాలట్ పత్రాలను సంబంధిత ఎంపీడీఓ లకు అందజేశారు.స్ట్రాంగ్‌రూమ్‌లో జరిగిన ఈ ప్రక్రియని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటిదశలో చిల్పూర్, ఘనపూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాలఘనపూర్ మండలాల్లో జరగనున్న ఎన్నికలకు అవసరమయ్యే బ్యాలెట్ పత్రాలను, స్టేషనరిసామాను ను సంబంధిత ఎంపీడీవోలకు అందించామన్నారు.ఎంపిడిఓలు తమ మండల పరిధిలో ఎన్నికలు జరగబోయే గ్రామపంచాయితీల వారిగా పోటీలోఉన్న అభ్యర్థుల సంఖ్యకు । ఫారం ఆధారంగా ఆర్వో-॥ కు ఓటరు జాబితాలోని ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా కేటాయించాలని సూచించారు.ఆర్వో-2 ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందికి ఫారం 14 దరఖాస్తు చేసుకున్న వాళ్ల ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం అందుబాటులో ఉంటుందని మొదట విడత ఎన్నికలు జరిగే 5మండలాల ఎంపిడిఓ కార్యాలయం యందు ఈనెల 9న వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆ మండలాల్లో ఓటరుగా నమోదు అయినవారు తమఎన్నికల నియామకం పత్రం, ఓటరు గుర్తింపు కార్డులేదా ఏదైనా గుర్తింపు కార్డు జిరాక్స్‌ను ఫారం14 కు జతచేసి సంబంధిత ఎన్నికల అధికారి అందచేయాలన్నారు.

## ఘనంగా 63వ హోంగార్డ్ రైజింగ్ డే వేడుకలు

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



63వ హోంగార్డ్ రైజింగ్ డే వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టారు. తరువాత హోంగార్డ్‌ల వాలీబాల్ క్రీడలను ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..హోంగార్డ్‌ల కోసం నిర్వహించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మానసిక ఉల్లాసం, జట్టు స్ఫూర్తి, శారీరక దృఢత్వం మరియు సేవాభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అలాగే విధి నిర్వహణలో శ్రద్ధ, క్రమశిక్షణ, సమన్వయం పెంపుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎస్పీ అభిప్రాయపడ్డారు.

## కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా ఆరోగ్య వైద్య అధికారి చల్లా మధుసూదన్**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



కుటుంబ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డిఎంహెచ్ఓ డాక్టర్ చల్లా మధుసూదన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ చికిత్స శిభిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పురుషులకు కోత కుట్టులేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు చేస్తున్నామన్నారు. ఈ శిభిరాన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ తర్వాత ఎలాంటి సమస్యలు ఉండవని, అన్ని పనులను చేసుకోవచ్చని తెలిపారు. 21-11-2025 నుండి ఇప్పటివరకు 109 ఆపరేషన్లు నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఇకముందు కూడా కావలసినవారు వచ్చి స్వచ్ఛందంగా ఆపరేషన్ చేయించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిఓఎంసి హెచ్ డాక్టర్ శ్రీదేవి, డెమో శ్రీదేవి టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ల జారీపై సమగ్రమైన అవగహన కలిగి ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



పోస్టల్ బ్యాలెట్ల జారీపై సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశకు ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ల కు జారీ, పంపిణీ ప్రక్రియలో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలు పాటించాలన్నారు. మొదటి దశలో గ గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, మొగుళ్ళపల్లి మండలాలలో ఎన్నికల నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాటుకు అవకాశం ఇవ్వకుండా ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీని ఎలాంటి.పొరపాటుకు తావులేకుండా నిర్వహించాలని సూచించారు. మొదటి విడత జరుగనున్న పోలింగ్‌లో వెబ్ కాస్టింగ్ 38, మైక్రో అబ్జర్వర్‌లు 36 విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు పడాల అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పోస్టల్ బాలెట్ నోడల్ అధికారి ఇందిర, అన్ని విభాగాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు

**-మొదటి విడత పోలింగ్‌లో 82 జీపీలు, 712 వార్డులు**

**-విధుల్లో పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది..**

**-ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు వెల్లడి**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో




మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బందికి రెండో విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ..ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ టి పోల్ పోర్టల్ ద్వారా మొదటి విడత ఎన్నికల విధులు నిర్వహించే పిఓ, ఓపిఓలకు రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. భూపాలపల్లి డివిజన్ పరిధిలోని గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలలోని 82 గ్రామ పంచాయతీలు, 712 వార్డులకు పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలకు ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నియమావళిని పరిగణనలోకి తీసుకొని పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేపట్టామని పరిశీలకులు వివరించారు. పిఓలు 855 మంది, ఓపిఓలు 1084 మంది కలిపి మొత్తం 1939 మంది సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా పోలింగ్ విధులు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు దక్కాలంటే స్వసంఘీయులు ఐక్యంగా ఉండాలి

**- ముత్తినేని వీరయ్య (రాష్ట్ర వికలాంగుల కోఅపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్)**

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 4 ప్రభాతవార్త :

హన్మకొండ జిల్లా, కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్స్‌లో పెప్సీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ నివాసం లో ఏర్పాటు చేసిన తినేటి విందుకు తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఅపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, గ్రేటర్ వరంగల్ పెరిక సంఘం ముఖ్య నాయకులతో కల్సి హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన తేనీటి విందు నీ వారు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వంలో ఉన్న ఏకైక ప్రతినిధి, కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను పూలబొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ వీరయ్య మాట్లాడుతూ కుల ఐక్యత కోసం అందరు పాటుపడాలని, అప్పుడే ప్రభుత్వం లో గౌరవం దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు చింతం లక్ష్మి నారాయణ, ఆక రాధాకృష్ణ, సాయిని నరేందర్, ముడిదే వెంకటేశ్వర్లు, సందసాని నరేశ్, అచ్చ పరమేశ్వర్, బోళ్ల వీరప్రతాప్, డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, అప్పని సతీష్,బేడిదే అనిల్, బోలుగొడ్డు శ్రీనివాస్, దొంగరి శ్రీనివాస్, సంగని నాగార్జున, శ్రీరాం వీరయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

